

నిర్భయమైన కొత్త గొంతుక

22 ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 15-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 200 రూ॥ 6.00



బయో కంపెనీలు కాదు..

బడాఛాష్ కంపెనీలు!?


ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు?





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- దేశాన్ని శవాల దిబ్బ చేసే హానికర వ్యాపారాలు సాగిస్తున్నారు!
- బయో రసాయనాల కంపెనీలు రెండు వేలకు పైగా ఉన్నాయా?
- బయో ఉత్పత్తుల కంపెనీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి?
- రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున షాపుల మీద అధికారుల దాడులు మొదలయ్యాయి?
- గుట్టు చప్పుడు కాకుండా కంపెనీలు తమ ఉత్పత్తులను వెనక్కు తీసుకుంటున్నాయి?
- అటు రైతులను మోసం చేస్తున్నారు?
- ఇటు ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు?



PRESS NOTE

తేదీ: 12-11-2026
పరకాల.

సదాశివ ట్రేడింగ్ కంపెనీ ఎరువుల లైసెన్సు సస్పెన్షన్

పరకాల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ అనిల్ వర్మ గారు ఈరోజు సదాశివ ట్రేడింగ్ కంపెనీ ఎరువుల లైసెన్సును సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్ 21 రోజుల వరకు అమల్లో ఉంటుందని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి 9 నవంబర్ 2026 నాడు నిర్వహించిన తనిఖీలలో, ఆ కంపెనీ అవెంటో అగ్రోకెమికల్స్ కంపెనీకి చెందిన ఏవి గోల్డ్ (AV Gold) బయో ఉత్పత్తులను నమోదిత "ఓ" ఫారమ్‌లు లేకుండా క్రయవిక్రయాలు జరుపుతున్నట్లు జేలింది. వీరు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (FCO) 1985కు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్నట్లు గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు, పరకాల గారిని కోరారు. దాని ప్రకారం ఈరోజు లైసెన్సు సస్పెండ్ చేశారు.

Mandal Agriculture Officer
PARKAL (M) Hanumakonda Dt.

నేటిధాత్రి వార్తకు రెండు తెలుగు రాష్ట్రాలు షేక్ అవుతున్నాయి

- నేటిధాత్రి వరుస కథనాలతో ఆగ్రో కెమికల్ కంపెనీల బండారాలు బైట పడుతున్నాయి?
- కొన్ని జిల్లాల అధికారులే కదులుతున్నారు?
- మిగతా జిల్లాల అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు?
- పేరుకు బయో ఉత్పత్తులు.. వాటి నిండా వెలుగు చూస్తున్న విషాలు?
- అటు పండే పంటలకు, ఇటు చేతికొచ్చిన పంటల మీద రసాయనాలు చల్లు తున్నారు?
- పంటలను విష పూరితం చేస్తున్నారు?
- దిగుబడి కోసం అమాయక రైతులు ఆగ్రో కెమికల్స్ ను నమ్ముతున్నారు?
- పూలు, పండ్లు, కూరగాయల వ్యాపారులు తాజాదనం కోసం కొనుగోలు చేస్తున్నారు?
- వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?
- లైసెన్స్ లు ఎలా ఇస్తున్నారు?
- ఏం నమ్మి బయో ఉత్పత్తుల కంపెనీలకు లైసెన్స్ లు జారీ చేస్తున్నారు?
- ఒకప్పుడు భూ సారం పెరగాలంటే రైతులు అంతర పంటలు సాగు చేసే వారు?
- ఇప్పుడు నేరుగా రసాయనాలను అమ్ముతున్నారు?
- బయో ఉత్పత్తులని మోసం చేస్తున్నారు?
- ఎంత విష పూరిత రసయనాలు కాకపోతే పిచికారీ చేసిన గంటల్లోనే ఆకులు చిగురిస్తున్నాయి?
- పూతలకు వస్తున్నాయి, పంటలు చేతికొస్తున్నాయి?
- అవి చూసి రైతు ఒక పంట చేతికి వచ్చేలోపు ఎన్ని సార్లు ఆ రసయనాలు వినియోగిస్తున్నాడు?
- ఇలాంటి విషయాలు వ్యవసాయ శాఖ అధికారులు గమనిస్తున్నారా?
- చైనా లాంటి దేశాలనుంచి ప్రమాద కరమైన రసాయనాల దిగుమతి అధికారులకు తెలియదా?
- కేంద్రం దిగుమతి అనుమతులు, రాష్ట్రం తయారీ అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోతుందా?
- సినిమాల పేరుతో కూడా రసాయన కంపెనీలు మార్కెట్ చేసుంటుంటే అధికారులకు కనిపించడం లేదా?
- రెండు తెలుగు రాష్ట్రాలలోనే వేల కంపెనీలు ఉండడమేమిటి?
- ఏ ఒక్క కంపెనీకి ఓ ఫారం అనుమతులు ఉండవు?
- తయారీ అనుమతులు తప్ప మార్కెటింగ్ అనుమతులు ఉండవు?
- ఆర్గానిక్ పేరుతో "జి ఎస్టీ" లు చెల్లించరు?

12 లో

చౌటుప్పల్ నుంచి హుజూర్‌నగర్ వరకు, శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు బయో ఉత్పత్తుల గోడౌన్లు కనిపించడం లేదా?

హైదరాబాద్, నేటిధాత్రి:

మనం ఆర్గానిక్ పంటలు అనుకుంటూ లొట్టలేసుకొని తింటున్నాం. గతంలో ఎరువులు, పురుగు మందులు వాడుతూ పంటలు పండిస్తున్నారని అనుకునే వాళ్లం. ఆరోగ్యాలు పాడైపోతున్నాయంటూ బాధపడుతుండే వాళ్లం. ఇ దే సమయంలో సరిగ్గా ఆర్గానిక్ మందులు అనే కొత్త మోసం వెలుగులోకి వచ్చింది. కాని వాటిని పసిగట్టడంలో కొంత ఆలస్యమైంది. ఒకప్పుడు సాధారణ ఎరువులు పురుగు మందులతో పండించే పంటలను తినేప్పుడు ప్రజలు కొంత జాగ్రత్తనే పాటించుకుంటూ వచ్చే వారు. కాని రాను రాను వారిలో ఒక న్యూనతా భావం ఏర్పడుతూ రావడం మొదలైంది. ఆరోగ్యాల మీద శ్రద్ద పెట్టుకోవాల్సిన అవసరం వచ్చేసింది. దాంతో ప్రత్యామ్నాయం ఏదీ లేదా? అనే పరిస్థితులు ప్రజలకు వచ్చాయి. పంటల దిగుబడుల కోసం రైతులు ఆలోచనలు కూడా మారాయి. పెట్టిన పెట్టుబడికి, వచ్చే దిగుబడికి, ఆరుగాలం పడే శ్రమకి ఫలితం అంతంత మాత్రమే అవుతూ వచ్చింది . ఇదే సమయంలో కొంత మంది వ్యాపారులు రంగంలోకి దిగారు. ఆర్గో కెమికల్స్ అంటూ విదేశాలలో రైతులు వాడుతున్నారంటూ కొత్త కథలు చెప్పడం మొదలు పెట్టారు. చిన్న చిన్న దేశాల్లో పెద్ద ఎత్తున పంట దిగుబడులు రావడానికి, నాణ్యమైన శ్రేష్టమైన పంటలు పండడానికి సంప్రదాయ వనరులతో తయారైన ఈగ్రో కెమికల్స్ అంటూ రైతులను ఆకర్షించారు. పైర్ల మీద ప్రయోగాలు చేస్తూ వచ్చారు.



నేటిధాత్రి

22 ND ANNIVERSARY

నిజాన్ని నిర్భయంగా నిలబెడుతూ

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 15-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 200 రూ॥ 6.00

అధికారులే బకాసురులు..అక్రమాలకు ఆద్యులు!? ఎపిసోడ్-2



త్రినాథ్ బాబు తిమ్మిరి మాటలు మానుకో?





భీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

"నేటిధాత్రి" రాయాల్సింది ఇంకా చాలా వుంది?

- త్రినాథ్ బాబు అవినీతి బాగోతం ఇంకా పూర్తి కాలేదు?
- ఇప్పుడే మొదలైంది.. ఇంకా రాయాల్సింది చాలా వుంది?
- ఒక్క ఎపిసోడ్ తోనే త్రినాథ్ బాగోతాలు పూర్తి కాలేదు?
- మిల్లర్ల ను వేధించిన ముచ్చట్లు చాలా ఉన్నాయి?
- అప్పుడే అయిపొయింది అనుకోకు?

- అవినీతి అధికారుల సొల్లు పురాణం వినేందుకు సమాజం సిద్ధంగా లేదు?
- ఏ ఏ నెంబర్ల కు ఫోన్ పే ద్వారా ఎంత ముట్టిందో అన్ని లెక్కలున్నాయి?
- జి పిఎస్ బాగోతాలు ముందు ముందు వస్తాయి?
- జి పిఎస్ విషయంలో ఏ మిల్లర్ ను ఇరికించి తప్పించున్నారో ఆధారాలు కూడా వున్నాయి?
- అప్పుడే తొందర ఎందుకు.. త్రినాథ్ సినిమా ఇంకా చాలా వుంది?
- తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం పని లేక మిల్లుల మీద దాడి చేస్తోందా?
- మాయమైన బియ్యం వసూలు పనిలేక చేస్తోందా?
- మిల్లర్లను అవినీతి కంపులోకి దించింది మీ లాంటి అధికారులు కాదా?
- మిల్లర్ల ను మించి మీ లాంటి అధికారులు ఆస్తులు సంపాదించింది వాస్తవం కాదా?
- ఆదయానికి మించి మీ లాంటి అధికారుల ఆస్తులు కనిపించడం లేదా?

- మీకు వచ్చే జీతమెంత.. మీకున్న ఆస్తుల విలువ ఎంత అన్నీ బైటకు వస్తాయి?
- అప్పటి వరకు ఓపిక పట్టు.. ప్రభుత్వం చూసుకుంటుంది చూడు?

- నేటిధాత్రి మీద నోరు పారెసుకుంటే అబద్దాలు నిజాలు కావు?
- అధికారులందరూ మీకు సహకరిస్తారని కలలు కనకు?
- అవినీతి చేయాల్సిందంతా చేస్తూనే సుద్ద పూసను అంటే జనం నమ్మరు?
- మీపై వార్త వస్తే ఇతర అధికారులతో ఏం మాట్లాడారో కూడా "నేటిధాత్రి"కి తెలుసు!
- ఇవ్వాళ నా వంతు.. రేపు మీ వంతు!? అని ఇతర అధికారులతో చెప్పిన మాటలు తెలుసు?
- నాతో కలిసి రండి.. నేటిధాత్రి మీద కేసులు వేద్దాం? అనడం తెలుసు!

- నేటిధాత్రి వార్తలు ఆపే ప్రయత్నం చేద్దాం?
- నేటిధాత్రి అంతు చూద్దాం.. పరువు నష్టం దావా వేద్దాం?
- ఇది భద్రాద్రి, కొత్తగూడెం సివిల్ సప్లై "డిఏం" ఇతర జిల్లాల అధికారులతో మాట.. మంతి!?
- "నేటిధాత్రి" వార్తను చూసి చిందులు తొక్కుతున్న "డిఎం"?
- మొదట్లోనే వార్తలు ఆపలేక పొతే అందరి మెడకు చుట్టుకుంటుందని "డిఎం" తోటి అధికారులతో వ్యాఖ్యలు?

4 లో



నిర్భయమైన కార్పు నిజమైనం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 15-11-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 200 రూ॥ 6.00



హనుమకొండ "ఆర్ఓ" లో

"జాయింట్1 రిజిస్ట్రార్"కు దిక్కేలేదు?

ఆ రిజిస్ట్రేషన్ కార్యాలయము ఎప్పుడూ అవినీతికి అడ్డానే?

- మంత్రి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బిజీబిజీ
- మరి కమిషనర్, డిఐజి లు ఏమి చేస్తున్నట్టు?
- జాయింట్ 1 రిజిస్టర్ కావాలని పై అధికారులకు డిఐజి చెప్పిన ఎందుకు నియమించట్లేదు?
- కనీసం అవగాహన లేని అసిసెంటతో

రిజిస్ట్రేషన్లు కానిస్తున్నారు

- ఈ మధ్యకాలంలోనే జాయింట్ 2 రిజిస్టర్ ను నియమించారు
- జాయింట్ 1 ను నియమించకుండా అసిస్టెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయిస్తే ఎవరికి లాభం?
- చర్చనీయాంశంగా మారిన జాయింట్ 1 నియామకం.

అసిస్టెంట్ లకే కీలక బాధ్యతలా?

"నేటిధాత్రి" హైదరాబాద్.

హనుమకొండ ఆర్వో కార్యాలయంలో జాయింట్-1 రిజిస్ట్రార్ స్థాయి పర్యవేక్షణ అవసరమైన చోట అసిస్టెంట్లతోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ నిబంధనలు, డాక్యుమెంట్ల పరిశీలన, బాధ్యతల విభజన వంటి అంశాల్లో పూర్తిస్థాయి అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు ఉందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అవినీతి ఆరోపణలకు సమాధానం ఎవరు?

గతంలోనూ ఈ కార్యాలయ వ్యవహారాలపై ఏసీబీ దాడులు జరిగాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జాయింట్-1 పోస్టు ఖాళీగా ఉండటం వల్ల పారదర్శకత, పర్యవేక్షణ, జవాబుదారీతనం వంటి అంశాలపై మరిన్ని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో శాఖాపరమైన విచారణతో తేలాల్సి ఉంది.

మంత్రి పొంగులేటి బిజీ..అధికారుల బాధ్యత ఏమిటి?

మంత్రి పొంగులేటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాల పర్యవేక్షణలో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, రిజిస్ట్రేషన్ శాఖలోని కీలక పరిపాలనా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కమిషనర్, డీఐజీ స్థాయి అధికారులపై ఉంది.

మరి ఈ పోస్టు భర్తీపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నియామకానికి ఆటంకాలేమిటి?

ప్రజలకు నేరుగా సంబంధించిన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అధికారిక పర్యవేక్షణ తప్పనిసరి. జాయింట్-1 రిజిస్ట్రార్ నియామకంపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలి. కార్యాలయంలో జరుగుతున్న విధుల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలకు తెరదించాల్సిన అవసరం ఉంది.



ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రపంచమంతా ఏకం కావాలి!



- సంపన్నుల కోసం కాదు..సామాన్యుల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి
- ప్రజల ఆకాంక్షలు, హక్కుల సాధనకు ఉమ్మడి పోరాటం అవసరం
- ప్రజాస్వామ్య వ్యవస్థలను బందీలుగా మారుస్తున్నారు.. కేంద్రంపై రాహుల్‌గాంధీ ధ్వజం
- 2014 తర్వాత ఎన్నికల వ్యవస్థలో పెరిగిన డబ్బు ప్రభావం.. 14 కోట్ల ఓట్ల తొలగింపుపై ప్రశ్న
- అదానీ చేతుల్లోకి కీలక ఆస్తులు.. రాజ్యాంగ వ్యవస్థలపైనా ప్రభావం: రాహుల్‌గాంధీ
- ద్వేషం, హింసతో ప్రజాస్వామ్యం బతకదు.. ప్రేమ, అహింస, సత్యమే మార్గం
- సంపన్నుల కోసం కాదు.. సామాన్యుల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి: రేవంత్‌రెడ్డి
- ప్రజల హక్కులపై దాడులను అడ్డుకోవాలి.. ప్రపంచ ప్రజాస్వామ్యవాదుల ఐక్య పోరాటానికి సీఎం పిలుపు
- 70 దేశాల ప్రతినిధులతో హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్--2026
- గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా.. రూ.10 లక్షల ఆరోగ్య బీమా




తీసుకురావడమే లక్ష్యమని వివరించారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ఈ సదస్సు జరగడం ప్రత్యేకమని పేర్కొన్నారు.

గిగ్ కార్మికులకు భరోసా.. రూ.5 లక్షల జీవిత బీమా

భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంతోపాటు గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ కలిసి గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ విధానాన్ని ఆవిష్కరించారు. కార్మికుల నమోదుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు.

జయభేరీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమ చట్టాన్ని కార్మికులకు అంకితం చేస్తూ, నేటి నుంచే అమలులోకి వస్తుందని సీఎం ప్రకటించారు. ప్రతి గిగ్ కార్మికుడికి రూ. 5 లక్షల జీవిత బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు గుర్తింపు కార్డులు అందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. గిగ్ కార్మికులతో కలిసి బైకులపై ప్రయాణించి వారికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, గిగ్ కార్మికులు పాల్గొన్నారు.





హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, సామాన్యుల హక్కుల సాధనకు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై పోరాడాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో రెండు రోజులపాటు జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ 'భారత్ సమ్మిట్--2026' ముగింపు కార్యక్రమంలో ఇద్దరు నేతలు కేంద్ర ప్రభుత్వ విధానాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రపంచ రాజకీయ పరిణామాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

2014 తర్వాత దేశ రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఎన్నికల వ్యవస్థలో డబ్బు ప్రభావం పెరిగిందని, రాజకీయ వ్యవస్థలో నగదు ప్రవాహం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. 2024 ఎన్నికల్లో 14 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం పేర్కొందని ఆరోపిస్తూ, ఇంత భారీ స్థాయిలో ఓట్లు తొలగిస్తే వాటిని అసలు ఎన్నికలుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నించారు. కీలకమైన పోర్టులు, విమానాశ్రయాలు, గనులు అదానీ చేతుల్లోకి వెళ్తున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలు అధికారంలో ఉన్నవారి ప్రభావంలో పనిచేస్తున్నాయని ఆరోపించారు. వ్యవస్థల నుంచి మద్దతు లేకపోయినా ప్రజల్లోకి వెళ్లి పోరాటం కొనసాగిస్తున్నామని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగిన భారత్ జోడో యాత్ర ద్వారా కోట్లాది మందిని కలుసుకున్నామని తెలిపారు. రాజకీయాల్లో ద్వేషం, హింసకు తావులేదని, ప్రేమ, అహింస, సత్యమే అంతిమంగా గెలుస్తాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజల కలలు, ఆకాంక్షలు దాదాపు ఒకేలా ఉన్నాయని, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రజాస్వామ్య పరిరక్షణకు, దాని విధ్వంసానికి ప్రయత్నించే శక్తుల మధ్య పోరాటం సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగం, చట్టబద్ధ పాలనను కాపాడుకోవాలని, పేదలు, మహిళలు, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాల హక్కులను రక్షించాలని పిలుపునిచ్చారు. సంపన్నుల ప్రయోజనాలకే పరిమితం కాకుండా ప్రభుత్వాలు సామాన్య ప్రజల సంక్షేమానికి పనిచేయాలని ఉద్ఘాటించారు.

ఈ సమ్మిట్‌కు 70 దేశాల నుంచి వెయ్యి మందికిపైగా ప్రతినిధులను ఆహ్వానించామని, ప్రపంచవ్యాప్తంగా ఒకే ఆలోచనా ధోరణి కలిగిన ప్రజాస్వామ్యవాదులను ఒకే వేదికపైకి ప్లాట్‌ఫామ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ విధానాన్ని ఆవిష్కరించారు. కార్మికుల నమోదుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు.

జయభేరీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమ చట్టాన్ని కార్మికులకు అంకితం చేస్తూ, నేటి నుంచే అమలులోకి వస్తుందని సీఎం ప్రకటించారు. ప్రతి గిగ్ కార్మికుడికి రూ. 5 లక్షల జీవిత బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు గుర్తింపు కార్డులు అందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. గిగ్ కార్మికులతో కలిసి బైకులపై ప్రయాణించి వారికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, గిగ్ కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ నీటి వాటాపై తేల్చుకోవాల్సిందే!



- 968 టీఎంసీలకు ప్రధాని హామీ తెస్తారా..?
- ఢిల్లీలో నిలదీస్తారా.. తలవంచి వస్తారా?
- సమ్మక్క-సారక్క డీపీఆర్‌కు వెంటనే ఆమోదం తేవాలి
- ఇచ్చంపల్లి నుంచే గోదావరి-కావేరి అనుసంధానం చేపట్టాలి
- 148 టీఎంసీల్లో తెలంగాణకు 75 టీఎంసీలు కేటాయించాలి
- పోలవరం-బనకచర్ల అలైన్‌మెంట్‌ను అంగీకరించొద్దు
- తెలంగాణ నీటి హక్కుల కోసం మరో ప్రజా ఉద్యమం: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ నీటి హక్కులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీని నిలదీసి స్పష్టమైన హామీలు తీసుకురావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణకు దక్కాల్సిన 968 టీఎంసీల గోదావరి జలాల వినియోగానికి అన్ని ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు సాధించాలని కోరారు. 47 టీఎంసీల జలాల హైడ్రాలజీ క్లియరెన్స్ పూర్తయిన సమ్మక్క-సారక్క ప్రాజెక్టు డీపీఆర్‌ను వెనక్కి పంపడం అన్యాయమని విమర్శించారు. పాత మార్గదర్శకాల ప్రకారమే డీపీఆర్‌ను ఆమోదించి టీఏసీ అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.గోదావరి--కావేరి అనుసంధాన ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచే చేపట్టాలని, 148 టీఎంసీల్లో తెలంగాణకు 75 టీఎంసీల వాటా కల్పించాలని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్లకు అలైన్‌మెంట్ మార్చే ప్రయత్నాలను వ్యతిరేకించాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాలపై కేంద్రం నుంచి హామీలు తీసుకురాకపోతే ఢిల్లీ పర్యటన అర్థరహితమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర నీటి హక్కులకు భంగం కలిగితే బీఆర్ఎస్ మరో ప్రజా ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు.

పెట్టుబడుల తెలంగాణ.. ప్రపంచానికి గమ్యస్థానం!

పాలసీ పెరాలసీ లేదు.. పెట్టుబడులకు ఫుల్ భరోసా

హైదరాబాద్, నేటిధాత్రి:



తెలంగాణలో పెట్టుబడులకు ఎలాంటి విధానపరమైన అడ్డంకులు లేవని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భూములు, నీళ్లు, అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో పీహెచ్ఎఫ్ఐ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 2028 జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. వైద్యరంగ అభివృద్ధికి రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, దేశ బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్ నుంచే జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మూసీ ప్రక్షాళనతో నల్గొండ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని స్పష్టం చేశారు.

గ్రేహౌండ్స్.. దేశ పోలీసులకు ఆదర్శం!

- రాజేంద్రనగర్‌లో షూటింగ్ హౌస్ ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ గ్రేహౌండ్స్ దేశ పోలీసు వ్యవస్థకే ఆదర్శంగా నిలుస్తోందని డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసించారు. రాజేంద్రనగర్‌లో శనివారం గ్రేహౌండ్స్ షూటింగ్ హౌస్‌ను ప్రారంభించిన ఆయన.. నక్సలిజం, ఉగ్రవాదం, హైజాకింగ్ వంటి ముప్పులను ఎదుర్కోవడంలో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ దళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సిబ్బంది కఠిన శిక్షణ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో జంగిల్ ప్రాక్టీస్, వార్‌ఫేర్ శిక్షణ నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. 2027 ఫిబ్రవరిలో జోధ్‌పూర్‌లో జరిగే ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ బృందం ప్రథమ స్థానం సాధించాలని ఆకాంక్షించారు.

అమరవీరుల పేరుతో షూట్ హౌస్

సందీప్, పవన్, శ్రీధర్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా షూటింగ్ హౌస్‌కు 'శ్రీశా శ్రీణ్ణా షూట్ హౌస్'గా నామకరణం చేశారు. పరిశీలన, పరిస్థితుల అంచనా, నిర్ణయం, చర్య అనే నాలుగు సూత్రాల ఆధారంగా రూపొందించిన ఈ విధానం.. క్లిష్ట పరిస్థితుల్లో కమాండోలు వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించనుంది.

అధికారులే బకాసురులు..అక్రమాలకు ఆద్యులు!? ఎపిసోడ్-2



త్రినాథ్ బాబు తిమ్మిరి మాటలు మానుకో?







"నేటిధాత్రి" రాయాల్సింది ఇంకా చాలా వుంది?

- త్రినాథ్ బాబు అవినీతి బాగోతం ఇంకా పూర్తి కాలేదు?
- ఇప్పుడే మొదలైంది.. ఇంకా రాయాల్సింది చాలా వుంది?
- ఒక్క ఎపిసోడ్ తోనే త్రినాథ్ బాగోతాలు పూర్తి కాలేదు?
- మిల్లర్ల ను వేధించిన ముచ్చట్లు చాలా ఉన్నాయి?
- అప్పుడే అయిపొయింది అనుకోకు?
- అవినీతి అధికారుల సొల్లు పురాణం వినేందుకు సమాజం సిద్ధంగా లేదు?
- ఏ ఏ నెంబర్ల కు ఫోన్ పే ద్వారా ఎంత ముట్టిందో అన్ని లెక్కలున్నాయి?
- జి పిఎస్ బాగోతాలు ముందు ముందు వస్తాయి?
- జి పిఎస్ విషయంలో ఏ మిల్లర్ ను ఇరికించి తప్పించున్నారో ఆధారాలు కూడా వున్నాయి?
- అప్పుడే తొందర ఎందుకు.. త్రినాథ్ సినిమా ఇంకా చాలా వుంది?

మీపై వార్త వస్తే ఇతర అధికారులతో ఏం మాట్లాడారో కూడా "నేటిధాత్రి"కి తెలుసు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ సివిల్ సప్లైలో కొంత మంది అధికారులు చేష్టలు మితి మీరిపోతున్నాయి. అతి తెలివి తేటలు ఎక్కువైపోతున్నాయి? ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఏం మాట్లాడాలో కూడా మర్చిపోతున్నారు. ఏం చేయాలో కూడా అర్థం కాకుండా పోతున్నారు. కర్తవ్యం గాలికి వదిలేశారు. అవినీతికి అలవాటు పడిపోయారు. పదేళ్లుగా అడ్డూ అదుపు లేకుండా సంపాదనకు ఎగబడ్డారు. ఏ దొంగను దొంగ అంటే భరించలేరు. కాని కళ్ల ముందు దొంగతనం కనిపిస్తున్నా ఎలా తప్పించుకోవాలో అనేది ఆలోచిస్తుంటారు. సరిగ్గా సివిల్ సప్లైలో ఇలాంటి అధికారులు చాలా మంది వున్నారు. ఉన్నతమైన స్థానాల్లో వుంటూ చేయకూడని పనులన్నీ చేస్తున్నారు. ప్రజల ముందు చులకనౌతున్నారు. అయినా అవినీతిని ఆపడం లేదు. అక్రమాలు చేయకుండా వుండలేకపోతున్నారు. అధికారి అనే కుర్చీ చాల బలమైందని అనుకుంటున్నారు. ప్రజా సేవకులమనే విషయాన్ని మర్చిపోతున్నారు. నిజంగా సివిల్ సప్లైలో అధికారులు నీతిగా, నిజాయితీగా పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం సిబిసిఐడిని రంగంలోకి ఎందుకు దించుతుంది? అనే ఒక్క ప్రశ్న చాలు. ఏ శాఖలో లేని ,రాని అవినీతి ఆరోపణలు సివిల్‌సప్లై శాఖలోనే ఎందుకు వస్తున్నాయి? లక్షల కోట్లు అవినీతి మరకలు ఒక్క సవిల్ సప్లైలోనే ఎందుకు కనిపిస్తున్నాయి? వేల కోట్ల రూపాయల బకాయిలు ఒక్క మిల్లింగ్‌రంగంలోనే బకాయిలు వున్నాయి? మిల్లింగ్ రంగంలో బకాయిలు ఎందుకు కొండలా పెరిగిపోయాయి? అధికారులు ఏం చేస్తున్నారు? ఏం వెలగబెతున్నారు? ప్రభుత్వం రంగంలోకి దిగేదాకా? అదికారులు ఏంచేస్తున్నారు. నెల నెల జీతాలు తీసుకుంటున్నారు? విధి నిర్వహణ మర్చిపోతున్నారు? సంపాదన వచ్చే దగ్గర పనిచేస్తున్నారు. అదనపు సంపాదన కోసమే పని చేస్తున్నారు? అనేవి కళ్లముందు కనిపించడం లేదా? అయినా బుకాయిస్తాం...తప్పించుకుంటాం అని అనుకుంటున్నారు.

వార్తలు రాసిన పత్రిక మీద నిందలేద్దాం..కేసులేద్దామనుకుంటున్నారు. అలాంటిదే ఈ కథ కూడా...నేటిధాత్రి అధికారులే బకాసులు...అవినీతికి ఆధ్యులు అని ఓ కథనం రాసింది. అందులో భాద్రాద్రి కొత్త గూడెం జిల్లా సివిల్ సప్లై శాఖలో ఏం జరిగింది? అనే దానిపై నేటిధాత్రి కథనం వెలువరించింది. అంతే ఆ జిల్లా డిఎం. త్రినాథ్ బాబుకు కోపం వచ్చింది? నాపైనే వార్త రాస్తారా? అని ఆక్రోశం వచ్చింది. ఇతర ఉద్యోగుల ముందు నేటిధాత్రి మీది త్రినాథ్ బాబు తిమ్మిరి మాటలు మాట్లాడినట్లు తెలిసింది. నేటిధాత్రి మీద చిందులు వేసినట్లు సమాచారం. నేటిధాత్రి మీద కేసులు నమోదు చేస్తానని దుంకి దూలాలు, ఎగిరి వాసాలు అందుకున్నంత పని చేసినట్లు తెలుస్తోంది. అప్పుడే తొందర ఎందుకు త్రినాథ్? ఇంకా చాలా వుంది. అప్పుడే వార్త కథనాలు పూర్తి కాలేదు. ఇప్పుడే మొదలైంది! ఐదేళ్లుగా భద్రాద్రి కొత్త గూడెం సివిల్ సప్లైలో ఏం జరిగిందన్న దానిపై ఇంకా రాయాల్సి వుంది. త్రినాథ్ అవినీతి బాగోతపు చిట్టాలు విప్పాల్సి వుంది. ఆ లోపే కేసులు వేస్తాను? కోర్టుకు ఈడుస్తున్నాను? పరువు నష్టం దావా వేస్తానని రంకెలేస్తే సరిపోదు? త్రినాథ్ ఆ జిల్లాలో వున్న మిల్లర్లను ఎలా వేదించారో అనేదానిపై రకరకాల కథనాలు ప్రచారంలో వున్నాయి. మిల్లర్లు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వారికి జరిగిన అన్యాయాలు చెబుతున్నారు. ఆ ముచ్చట్లన్నీ రాసే సమయం ముందుంది. అప్పుడే అయిపోయందనుకోకు త్రినాథ్. మీరు పెద్ద అదికారి. ఆదర్శంగా వుండాల్సిన అదికారి. కింది స్థాయి ఉద్యోగులు తప్పులు చేయకుండా చూసుకోవాల్సిన బాద్యతలో వున్నారు. శాఖలో అవినీతి జరగకుండా ప్రభుత్వానికి నష్టం చేకూరకుండా చూసుకోవాల్సిన కీలకమైన స్థానంలో వున్నారు. కాని ఏమౌతోందో తెలియందా? ఓ వైపు ఉద్యోగ సమాజం వైపు ప్రజలు గుర్రుగా వున్నారు. నిత్యం ఎక్కడో అక్కడ ఈ మూడేళ్ల కాలంలో ఎంత మంది అవినీతి అదికారులు పట్టుబడుతున్నారో జనం చూస్తూనే వున్నారు. ప్రతి అదికారి మీద అనుమానపు చూపులు చూస్తూనే వున్నారు. పనులు కాకపోతే ప్రజలు శాపనార్థాలు పెడుతూనే వున్నారు. అయినా అవినీతిని ఉద్యోగులు కొంత మంది ఆపడం లేదు. సివిల్ సప్లైకి ప్రజలకు సంబంధం లేని శాఖ. ఇక్కడ ప్రజలకు చోటు లేదు. కేవలం వ్యాపారులు, ఉద్యోగుల మద్యే సాగే వ్యవహారం అనుకొని కొంత మంది అదికారులు సాగిస్తున్న అవినీతిని ఎవరికీ తెలియదు అనుకుంటున్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు లంచాలు తీసుకుంటున్నారు. కాని వ్యాపారులు కూడా ప్రజల్లో బాగమే అని అదికారులు ఇక్కడ మర్చిపోతున్నారు. ఒక వ్యాపారం చేయాలంటే ఎంత ఒక వ్యక్తి నిత్యం ఎన్ని పద్మవ్యూహాలు దాటుకొని వెళ్లాలో ఎంత అవస్థలు పడుతున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. కాని వారికి సహాకరిస్తూ వారి నుంచి లంచాలు తినే అదికారులకు కష్టాల సంగతి తెలియదు. వాళ్లు పెట్టే శాపనార్థలు వినిపించవు. పైకి నవ్వుతూ, భయపడుతూ, గౌరవం ఇస్తూ ఇచ్చే లంచాలను కూడా కొంత మంది మిల్లర్లు కన్నీటిని దాచుకొని ఇస్తున్నారు. కష్టాలు భుజాన మోస్తూ లంచాలు చెల్లిస్తున్నారు. దాని ప్రభుత్వం ఎంత నష్టపోతుందో.. ప్రజా ధనం ఎంత వృదా అవుతుందో ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వ ఖజానాకు ఎంత గండిపడుతుందో పాలకులకు తెలుసు. అయినా మేం అన్యాయమే చేస్తాం. అక్రమాలే సాగిస్తాం. లంచాలు తీసుకుంటాం..వ్యవస్థను కుప్ప కూలుస్తామంటే చెల్లదు. చేసిన పాపం ఎప్పుడో బైట పడుతుంది. పాపం పండుతుంది. త్రినాథ్‌తోకు ఏ ఏ నెంబర్లతో ఫోన్ పే ద్వారా లంచాలు ముట్టాయో త్వరలో పూర్తి లెక్కలు బైటకు వస్తాయి. జిపిఎస్ బాగోతం ఎంత బాగా త్రినాథ్ ఎంత బాగా రక్తి కట్టించారో కూడా త్వరలోనే వెలుగులోకి తేస్తాం. ఆ జిపిఎస్ విషయంలో మిల్లర్‌ను ఇరికించి త్రినాథ్ ఎలా తప్పించుకున్నారో కూడా నేటిదాత్రికి తెలుసు. మిల్లర్‌ను ఇరికించి, తాను వున్నానని కాపాడుతానని చెప్పి మోసం చేసిన సంగతి అంతా బైట పడే సమయం ముందుంది. అప్పుడే తొందర ఎందుకు త్రినాథ్? నేటిధాత్రి మీదనోరు పారేసుకుంటే అబద్దాలు నిజాలు కావు? నిజాలు ఎన్నడూ చెరిపోవు! అవినీతి సొమ్మును అందరూ తినేందుకు సహకరించానని అనుకోకు? అదికారులంతా మీకు సహకరిస్తారని కలలుగనకు? అవినీతి సాగిస్తూనే నేను సుద్దపూసను అని అంటే పై స్థాయి అదికారులు నమ్మరు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం పనిలేక మిల్లుల మీద దాడిచేస్తోందా? యంత్రాంగానికి పని లేక మిల్లులను తనిఖీలు చేస్తున్నారా? మిల్లర్లను అవినీతికంపులోకి దింపిందే అదికారులు అనే వాస్తవం ఇప్పటికే అనేక జిల్లాల్లో వెగులుచూస్తూనే వుంది. మిల్లర్లను మంచి సంపాదనలు పెంచుకున్న అధికారులు మీ లాంటి వారు కాదా? ఆదాయానికి మించి ఆస్తులు కనిపించడం లేదా? నెలకు వచ్చే జీతమెంత? సవిల్ సప్లైలో కొంత మంది అదికారుల ఆస్తులెంత అనేది తేలే కాలం ముందుంది! అన్నీ బైటకు వస్తాయి. సిఎం. రేవంత్‌రెడ్డి అందరి బాగోతాలు బైటకు తీస్తున్నారు? అప్పటి వరకు ఓపికపడితే ఎవరు? ఏమిటో తేలిపోతుంది? నేటిధాత్రి మీద కేసులు వేస్తే అక్షర ఉద్యమం ఆగదు. పత్రికా స్వామ్యం నోరు మూయించడం ఎవరి వల్ల కాదు? త్రినాద్ మీద వార్త వచ్చిన వెంటనే ఇతర జిల్లాల అధికారులతో ఏం మాట్లాడారో కూడా తెలుసు? ఇవాళ నా వంతు..రేపు మీ వంతు అని ఇతర అదికారులను రెచ్చగొట్టేలా మాట్లాడిన మాటలు కూడ తెలుసు. నాతో కలిసిరండి..నేటిదాత్రి మీద కేసులు వేద్దాం రండి? అని వాళ్ల సహాకారం కోరిన సంగతి తెలుసు. నేటిధాత్రి అంతు చూద్దాం..పరువు నష్టం దావా వేద్దామని చెప్పడం తెలుసు!! అవినీతి అధికారులు రంకెలేస్తే అబద్దాలు నిజలు కావు? ఎమ్టీ వెసెల్స్ మేక్ మచ్ నాయస్ అనేది సామెత.కాదు అవినీతి అదికారుల చిందులు చూస్తే ఎంత నిజమో!!తెలుస్తోంది!!!

కుంకుమేశ్వర స్వామి ఆలయానికి వెండి ఆభరణాలు సమర్పించనున్న భక్తులు.

▸▸దాతలను ప్రోత్సహించిన మాజీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు..

▸▸కార్తీకమాసం సందర్భంగా దేవాలయానికి చేరానున్న ఆభరణాలు...



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సుమారు రెండు కిలోల వెండి ఆభరణాలను సమర్పించనున్నారు.సుమారు రూ. 5 లక్షల విలువైన ఈ ఆభరణాలను కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 16వ తేదీన స్వామివారికి భక్తిశ్రద్ధలతో అందజేయనున్నారు.పరకాలకు చెందిన నిప్పాని హైమావతి–సత్యనారాయణ దంపతుల కుమార్తె మేకల సంధ్యారాణి–శ్రీధర్ దంపతులు స్వామివారి అలంకరణ కోసం ఒక కిలో వెండి ఆభరణాలను సమర్పించనున్నారు.అదేవిధంగా ఎర్రబెల్లి మంజుల–భాస్కర్ రెడ్డి దంపతులు తమ సంకల్పాలు నెరవేరిన సందర్భంగా కృతజ్ఞతగా మరో కిలో వెండి ఆభరణాలను అందజేయనున్నారు.దేవస్థానం మాజీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకొని దాతలను ప్రోత్సహించగా,ఆయన ఆధ్వర్యంలో వంశానుగత అర్చకులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ,బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ సమక్షంలో ఆభరణాలను సమర్పించనున్నారు. దేవస్థానం ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు,కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు సమక్షంలో అధికారికంగా ఆభరణాలను అందజేసి,ఆలయ రికార్డుల్లో నమోదు చేయనున్నారు. గండె వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం పట్టణ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని,ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వామివారి సేవలో భాగస్వాములు కావడం సంతోషకరమని,వెండి ఆభరణాలు సమర్పిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత చైర్మన్ సహకారంతో అందరం కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని,అనంతరం అన్నప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.



ఆర్మీ జవాన్ కు గ్రామస్తుల సన్మానం.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండలం లోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోలకొండ రాజకుమార్ ఇండియన్ ఆర్మీ లో హవల్దారుగా శ్రీనగర్ లో పనిచేయడం జరుగుతుంది రెండు నెలల క్రితం విధి నిర్వహణ లో ప్రమాద వశత్తు కొండ చర్యలు విరిగి తీవ్రంగా గాయపడి ఆర్మీ ఆసుపత్రి లో చికిత్స పొంది గ్రామానికి తిరిగి రాగ శనివారం రోజున గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ జన్నే సురేష్ ఆధ్వర్యంలో రాజకుమార్ ఆరోగ్య విషయాలు తెలుసు కొని విధి నిర్వహణ లో చూపిన ధైర్య సహసలను ప్రశంసించి అతనికి మనో ధైర్యం కలిపించి తొందరగా కోలుకోవాలని తిరిగి దేశ రక్షణ కొరకు సేవ చేయాలి అని రాజకుమార్ కి గ్రామస్తులు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి సదానందం, ఉపసర్పంచ్ నల్ల అశోక్, గ్రామ పంచాయతీ సభ్యులు గ్రామ ప్రజలు పిట్ట సురేష్, గోపగాని సదానందం, నల్ల బుచ్చయ్య, ఎల్లగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలోని కార్మెల్ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రతి సంవత్సరం నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా, మంచిర్యాలలోని కార్మెల్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలల హక్కులు, విద్యాప్రాధాన్యత, సమగ్ర అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు.వేడుకల్లో విద్యార్థులు పాటలు, నృత్యాలు, భాషణాలు, చిత్రలేఖనం, క్రీడలు వంటి పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూపియ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది ని సన్మానం చేసిన

▸▸కురుమూర్తి దేవాలయం మాజీ బోర్డు మేంబర్ బాదం



వనపర్తి, నేటిధాత్రి: హైదరాబాద్ లో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ ను కురుమూర్తి దేవాలయం మాజీ బోర్డ్ మేంబర్ బాదం వెంకటేష్ శాలువతో ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా బాదం మాట్లాడుతూ అమరవాది ని మర్యాద పూర్వకంగా కలిశామని చెప్పారు కురుమూర్తి స్వామి దేవాలయం లో జేరిగే నెలరోజుల పాటు పూజలు జాతర ఉద్దాల ఉచ్చావాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కురుమూర్తి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు

బార్ కౌన్సిల్ లో న్యాయవాది గా సతీష్ ప్రమాణ స్వీకారం



భూపాలపల్లి, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయినా హైకోర్ట్ లో తెలంగాణ బార్ కౌన్సిల్ లో ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఏఐటీయూసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్న క్యాతరాజు సతీష్ న్యాయవాది గా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సామూల రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్యాత రాజు సతీష్ మాట్లాడుతూ న్యాయవాది ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని.. కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ లో కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం ఈ వృత్తి ఎంతో దోహదపడుతుందని ఇంకా కార్మికుల సమస్యల పై చట్టాలపై అవగాహన పెంచుకొని మరింత ఉద్యమాలు చెస్తానని తెలిపారు..

శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకుల లీలే దీక్ష రెండో వ రోజు



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీలోని లా మరియు పీజీ కాలేజీలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి, విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించాలని నాయకులు కోరారు. ఈమేరకు శాతవాహన యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు గత రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలకు దిగినటువంటి జేఏసీ నాయకులు లింగంపల్లి మహేష్ మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల సాధారణ అడ్మిషన్ ప్రక్రియలో సీట్లు పొందలేకపోయిన అనేక మంది విద్యార్థులు లా మరియు పీజీ విద్యను అభ్యసించేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని అలాంటివారికి స్పాట్ నిర్వహించి యూనివర్సిటీలోని లా మరియు పీజీ కోర్సులు మిగిలిపోయిన అన్ని సీట్లు ఫిల్ చేయనీకి మరో అవకాశం కల్పించాలి స్పాట్ ద్వారా అని అన్నారు. నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు (ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ) విద్యార్థులకు లా విద్య అందుబాటులో ఉండేలా, యూనివర్సిటీ నిబంధనలకు అనుగుణంగా మిగిలిన లా మరియు పీజీ కోర్సులలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఇట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. వీసీ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఎలాంటి పక్షపాతం లేకుండా నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల విద్యా భవిష్యత్తును, యూనివర్సిటీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, లా కాలేజీలో మరియు పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించే విధంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అకినపల్లి నరేష్, పిజి పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు అమ్మ వెంకటేష్ , ఎన్టిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రాజు పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు ఎస్.గణేష్ యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, నాయకులు పి.శివ, సిహెచ్.యుగంధర్, బి.మనితేజ, ఎ.హేమంత్, కే.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

▸▸స్వీయ సంరక్షణ పాటించాలి, నేరలకు బలికాకూడదు

▸▸జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్



భూపాలపల్లి, నేటిధాత్రి: విదేశీ సంస్కృతులకు ప్రభావితం కాకూడదు మన సంప్రదాయాలకు లోబడి జీవించాలి. జాగ్రత్తగా జీవించాలని, ఎటువంటి నేరాల్లో బాధితులు కాకూడదాని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేగొండలోని కే. జి. బి.వి పాఠశాలలో శనివారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు పాశ్చత్య సంస్కృతి ప్రభావాలకు లోను కావద్దని. స్వీయ సంరక్షణ పాటించాలని సూచించారు. జీవితంలో చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వారు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మనోరమ, రేగొండ ఎస్సై హేమలత, సూపరింటెండెంట్ రఘురామ్, కోర్టు సిబ్బంది అంబాల దేవేందర్, రమేష్, రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచిని కులం పేరుతో దూషించిన తిరుపతి రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి..


▸▸ఏట సంపత్ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, బహుజన్ సమాజ్ పార్టీ (BSP)

ముత్తారం, నేటిధాత్రి: ఏ దేశంలోని కుల వ్యవస్థ మనదేశంలో ఉండడం భారతదేశ ప్రజానీకానికి సిగ్గుచేటు, మనువాదం ఉన్నంతకాలం కులం ఉంటుందని ఆనాడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కారంచెడు, నీరుకొండ,చుండూరులో దళితులపై అగ్ర కులస్తులు ఆధిపత్య వర్గాలు దాడి చేయడం జరిగింది. దళిత ఉద్యమాల వల్ల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పోరాడి తెచ్చుకోవడం జరిగింది పార్లమెంట్ మెడలు వంచి, అయినా ఎస్సీ,ఎస్టీ ప్రజలపై కులం పేరుతో మతాల పేరుతో దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన సంఘటన మంథని నియోజకవర్గం పుట్టపాక గ్రామ సర్పంచి రాజబాబుపై అతని కుటుంబంపై అగ్ర కులస్తుడు పోరెడ్డి తిరుపతిరెడ్డి కులం పేరుతో దూషించడం జరిగింది, ఈ సంఘటన జరిగి నాలుగు,ఐదు రోజులు అయినా ఇంతవరకు తిరుపతి రెడ్డిని అరెస్టు చేయలేదు అతనిపై పోలీసులు ఇంతవరకు కేసు నమోదు చేయలేదు,అంటే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పని తీరు ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటే పేద ప్రజలను అణిచి వేయడమేనా,కాంగ్రెస్ పార్టీ ఉన్న ఎస్సీ సర్పంచి పై ఇంత ఘోరంగా కులం పేరుతో దాడి జరిగితే స్థానిక ఎమ్మెల్యే ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఇది ఎంతవరకు సమంజసం అని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ గారు అడుగుతున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే తిరుపతిరెడ్డిని అరెస్టు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది...

రైతు బిడ్డకు 'లా' పట్టా.. పూల్యా తండా గిరిజన విద్యార్థి రాతల భాస్కర్ నాయక్ ఘనత

▸▸రైతు కుటుంబం నుండి వచ్చి ఉన్నత శిఖరాలకు ఎదిగిన గిరిజన విద్యార్థి.

▸▸తెలంగాణ హైకోర్టు వేదికగా పట్టా ప్రధానం.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు.



పెద్దాపుర/నల్గొండ, నేటిధాత్రి: కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నల్గొండ జిల్లా పెద్దాపుర మండలం, పూల్యా తండాకు చెందిన గిరిజన యువకుడు నిరూపించాడు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రాతల భాస్కర్ నాయక్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్లుగా న్యాయవిద్యను అభ్యసించి ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు వేదికగా ఆయన తన (ఎల్.ఎల్.బి) పట్టాను అందుకున్నారు. ఒక మారుమూల తండా నుండి వచ్చి ఎన్నో ఆర్థిక సామాజిక సవాళ్లను అధిగమించి న్యాయవాద పట్టా పొందడం పట్ల స్థానికంగా సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. భాస్కర్ నాయక్ సాధించిన ఈ ఘనతపై ఎస్సీ, ఎస్టి, దళిత గిరిజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, మరియు తండావాసులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం అందించే స్థాయికి ఎదగాలని ఆకాక్షిస్తూ ఆయనను ఘనంగా అభినందించారు. భాస్కర్ నాయక్ తండా యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు.

ఘనంగా 59వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



▸▸జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కోట రాజబాబు గౌడ్

భూపాలపల్లి, నేటిధాత్రి: 59 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కోట రాజబాబు గౌడ్ ఆధ్వర్యంలో ఘనగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య డిసిసి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరైనారు అనంతరం మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా చిత్రం పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు చిల్డ్రన్ డే సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు స్వీట్లు పంచి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు దేశంలోనే చాచా నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమతో పిల్లలకు గులాబీలు ఇస్తూ పిల్లలను బాగా చూసుకునేవారు అని వారు అన్నారు గ్రంధాలయాలు దేశంలో పూర్వకాలం నుండి స్థాపి ఇవ్వడం జరిగింది ఇక్కడ విజ్ఞానం అందుతుంది విద్యార్థులు మేధావులు అందరూ చదువుకోవడానికి వీలుంటుందని వారు అన్నారు విద్యార్థులు ఈ గ్రంథాలయాలో పుస్తకాలు చదువుకొని దేశ భవిష్యత్తుకు నిర్మాతలు కావాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు దాట్ల శ్రీనివాస్ భూపాలపల్లి సీఐ శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కౌన్సిలర్స్ రాధ చిరంజీవి గురిమిల్ల శ్రీనివాస్ మేఘన శ్రీనివాస్ మున్సిపల్ కో ఆప్షన్ అహ్మద్ డిఈఓ కార్యాలయం కృష్ణ మోహన్ గ్రంధాలయ సెకరేటర్ రాజేంద్రప్రసాద్ శారద తదితరులు పాల్గొన్నారు

కురుమూర్తి స్వామి ఆలయం అబరణాలు పూజలో పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యే



వనపర్తి, నేటిధాత్రి: శనివారం నాడు వనపర్తి జిల్లా ఆత్మకూరు నుండి కురుమూర్తి స్వామి జాతర సందర్భంగా ఆభరణాల పూజల సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు ఆత్మకూరు మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు భక్తుల జయజయధ్వానాలు బాజా భజంత్రి ల తో ఆధ్యాత్మిక ఊరేగింపు లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఆత్మకూరు వివిధ గ్రామాల లో పండుగ వాతావరణం నెలకొంద ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూశ్రీ కురుమూర్తి స్వామి జాతర తెలంగాణ రాష్ట్రంలో ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పవిత్రమైన ఉత్సవమని అన్నారు కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కురుమూర్తి స్వామి జాతరప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఆత్మకూరు నుంచి ప్రారంభమైన ఆభరణాల పూజలు ఊరేగింపులో భక్తులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కురుమూర్తి క్షేత్ర సంప్రదాయ వైభవాన్ని కాపాడుతూ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం,మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి ప్రజలు, ప్రజా ప్రతినిధులు సర్పంచు లు భక్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈమేరకు ఆత్మకూర్ ఎస్సై జయన్న పోలీస్ బందబస్తు ఏర్పాట్లు చేశారు

చరిత్రకు సాక్ష్యాలైన పురాతన జైన విగ్రహాలు తరలించింది ఎవరు

▸▸పురాతన విగ్రహాలకు అధికారులు పరిరక్షణ మరిచింది ఎందుకు?

▸▸పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న ప్రజల డిమాండ్ అమలెప్పుడు?

▸▸పురాతన జైన విగ్రహాల తరలింపుపై ఆలస్యంగా స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

▸▸విగ్రహాలను రికవరీ చేసి తిరిగి ప్రభుత్వ ఆధీనంలో భద్రపరుస్తామని పంచాయతి కార్యదర్శి వెల్లడి...



కరీంనగర్, నేటిధాత్రి: వేల ఏళ్ల చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన పురాతన విగ్రహాలకే రక్షణ కరువైందా? చారిత్రక ప్రాధాన్యత కలిగిన జైనమత విగ్రహాలను భద్రపరిచిన చోటే భద్రత లేకుండా పోయిందా? అనే ప్రశ్నలు ప్రస్తుతం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నర్సింహులవల్లి గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. 2020 జూన్‌లో గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను దున్నుతున్న సమయంలో వర్ధమాన మహావీరుడి విగ్రహంతో పాటు మరో పురాతన శిథిల విగ్రహం వెలుగులోకి వచ్చాయి. విషయం తెలుసుకున్న పురావస్తుశాఖ అధికారులు అప్పట్లో వాటిని పరిశీలించి ప్రభుత్వ పాఠశాల గదిలో భద్రపరిచారు. అప్పట్లో ఈప్రాంతానికి సుమారు ముడు వేల ఐదు వందల ఏళ్ల చరిత్ర ఉన్నట్లు అధికారులు వెల్లడించినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఈప్రాంతంలో మరిన్ని చారిత్రక ఆనవాళ్లు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయని, సమగ్ర పరిశోధనలు అవసరమని కూడా పేర్కొన్నారు. అయితే ఇంతటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన విగ్రహాలు ప్రస్తుతం పాఠశాల గదిలో కనిపించకపోవడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఏళ్ల తరబడి భద్రపరిచిన విగ్రహాలు అకస్మాత్తుగా ఎక్కడికి వెళ్లాయి? వాటిని తరలించాల్సిన అవసరం ఏమొచ్చింది? తరలించే ముందు సంబంధిత పురావస్తుశాఖ అధికారుల అనుమతి తీసుకున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఈవ్యవహారంపై గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కొందరు పాఠశాలలో భద్రపరిచిన విగ్రహాలను అక్కడి నుంచి తరలించినట్లు తెలిపారు. వాటిని తిరిగి రికవరీ చేసి గతంలో భద్రపరిచిన స్థలంలోనే ఉంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.మరోవైపు, చారిత్రక సంపదను కాపాడాల్సిన బాధ్యత కలిగిన సంబంధిత శాఖలు ఇన్నాళ్లూ ఎలాంటి శాశ్వత భద్రతా చర్యలు చేపట్టలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విగ్రహాలు బయటపడిన సమయంలోనే వాటిని పురావస్తుశాఖ ఆధీనంలోకి తీసుకుని తగిన రక్షణ కల్పించి ఉంటే నేటి పరిస్థితి తలెత్తేది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని గతంలో హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు, మరోవైపు చారిత్రక సంపద పరిరక్షణ విషయంలో తీసుకున్న చర్యలపై ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. విగ్రహాలను ఎవరు తరలించారు? వాటిని తరలించేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా? ప్రస్తుతం వాటి ఆచూకీ ఎక్కడ ఉంది? విగ్రహాల తరలింపుపై సంబంధిత శాఖలు విచారణ చేపట్టాయా? వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని సురక్షిత ప్రాంతంలో భద్రపరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? చారిత్రక సంపద కనుమరుగైన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే పరిరక్షణ చర్యలు చేపట్టడం సంబంధిత శాఖల బాధ్యత. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, పురావస్తుశాఖ అధికారులు స్పందించి విగ్రహాల ఆచూకీ గుర్తించడంతో పాటు, వాటి భద్రతకు శాశ్వత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

▸▸విద్యార్థులే ఉపాధ్యాయులై.. తరగతి గదుల్లో సందడి



గీసుకొండ, నేటిధాత్రి: భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న గీసుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలను కొబ్బరి తోరణాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థిని రిషిత ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించగా, టీ. ఇందు, హరిప్రియ, కౌశిక్, భావన, శృతి, స్నేహ, హర్షవర్ధన్, ప్రవస్య, యశ్వంత్ ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. పీఈటీగా ఇందు, అటెండర్‌గా జెట్టి శివ, డీఈఓలుగా రామ్‌చరణ్, దీప్తి, ఈఓగా వర్షిత్ వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా, ఉపసర్పంచ్ ప్రమోద్‌కుమార్, ఏబీపీ చైర్మన్ మమత విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ.. స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులకు వివిధ బాధ్యతలు చేపట్టే అవకాశం లభిస్తుందని, తద్వారా నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావం పెంపొందుతాయని తెలిపారు. సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో భయం తొలగి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, క్రమశిక్షణతో కూడిన మంచి పౌరులుగా ఎదిగేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేసి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, వెంకట్రావు, రవిచంద్ర, సబిత, కళ్యాణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం నియామకాలపై విచారణ జరిపించాలి

జిల్లా డిఎమ్ అండ్ హెచ్వో కార్యాలయం పరిధిలో ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి- బ్రాహ్మణపల్లి యుగంధర్



కరీంనగర్, నేటిధాత్రి:

ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగ నియామకంలో జరిగిన అక్రమలపై విచారణ జరిపించాలని కోరుతూ అదనపు కలెక్టర్ కి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కార్యాలయం పరిధిలో ఎన్ హెచ్ఎమ్ ఉద్యోగ నియామకాల్లో రిక్రూట్మెంట్ విభాగం సిబ్బంది ద్వారా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలు, మార్కుల మెమోల మార్పులు, డబ్బులు తీసుకొని మెరిట్ జాబితాలో పేర్లు చేర్చడంపై ఎసిబి ద్వారా సమగ్ర విచారణ జరిపించి, విచారణ పూర్తయ్యే వరకు నియామకాలను నిలిపివేయలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా డిఎమ్ అండ్ హెచ్వో కార్యాలయంలోని రిక్రూట్మెంట్ విభాగానికి సంబంధించిన కొంతమంది సిబ్బంది అభ్యర్థుల విద్యార్హత మార్కుల మెమోలలో మార్పులు చేసి, వాస్తవ మార్కుల కంటే అధికంగా తోంభై రెండు, తోంభై మూడు శాతం మార్కులు వచ్చినట్లుగా చూపిస్తూ మెరిట్ జాబితాలో స్థానం కల్పించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, కొంతమంది అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకొని, వారి మార్కుల మెమోలను మార్చడం లేదా నకిలీ మెమోలు తయారు చేయించడం ద్వారా అధిక మెరిట్ వచ్చినట్లుగా చూపించి ఉద్యోగ నియామకాల్లో అక్రమ ప్రయోజనం కల్పించారనే తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి. ఈవ్యవహారంలో రిక్రూట్మెంట్ విభాగం సిబ్బంది పాత్రతో పాటు, సంబంధిత అభ్యర్థుల సర్టిఫికెట్ల నిజానిజాలను కూడా నిష్పక్షపాతంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. డిఎమ్ అండ్ హెచ్వో కార్యాలయంలోని రిక్రూట్మెంట్ విభాగం సిబ్బంది పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని, మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల ఒరిజినల్ మార్కుల మెమోలను సంబంధిత యూనివర్సిటీలు, విద్యాసంస్థలు మరియు బోర్డుల ద్వారా నేరుగా ధృవీకరించాలి. తోంభై రెండు, తోంభై మూడు శాతం మార్కులు పొందినట్లు చూపిస్తున్న అనుమానాస్పద మెమోలపై ప్రత్యేక విచారణ జరిపించి దోషులను శిక్షించాలని నకిలీ మెమోలు తయారుచేసినవారు, మార్కులు మార్చినవారు మరియు వాటికి సహకరించిన సిబ్బంది పాత్రను గుర్తించి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నట్లు ఉన్న ఆరోపణలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ద్వారా స్వతంత్ర విచారణ జరిపించాలి. అవసరమైన రికార్డులు, దరఖాస్తులు, మెరిట్ జాబితాలు, సర్టిఫికెట్ల పరిశీలన వివరాలు మరియు సంబంధిత డిజిటల్ రికార్డులను భద్రపరచాలి. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత పోస్టుల నియామక ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులైన సిబ్బంది మరియు సంబంధిత అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని యుగంధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంచల మురళి, కాల్వ శ్రీనివాస్, పెనుమళ్ల ఉదయభాస్కర్, నగర సహాయ కార్యదర్శి జువ్వాజి తిరుపతి, వినయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా

ఆక్రమణదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న రెవెన్యూ పనితీరు.

వరుసగా రెండు రోజులుగా ప్రభుత్వ భూముల్లో కూల్చివేతలు.

సర్వే నంబర్లు 1112, 630, 991, 1042లో అక్రమ నిర్మాణాల తొలగింపు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా చర్యలు :- తహసీల్దార్ వెంకటేష్



పాటన్‌చేరు, నేటిధాత్రి: అమీన్‌పూర్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు రెవెన్యూ యంత్రాంగం గట్టి హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. వరుసగా మూడు రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేతలు చేపడుతుండటంతో ఆక్రమణదారుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడబోమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



భూముల ధరలకు రెక్కలతో ఆక్రమణలు.

అమీన్‌పూర్ మండలంలో భూముల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రభుత్వ భూములపై కొందరు అక్రమార్కుల కన్ను పడుతోంది. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆక్రమించుకోవడం, క్రమంగా నిర్మాణాలు చేపట్టి వాటిని సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు ఎలాంటి అనుమతులు పొందకుండానే నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమై ఆక్రమణల తొలగింపును వేగవంతం చేసింది.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం.. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని కాపాడటం అధికారుల బాధ్యతగా రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుంది . ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకోవడం చట్టవిరుద్ధమని హెచ్చరిస్తోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తోంది.

నాలుగు సర్వే నంబర్లలో కూల్చివేతలు.. అమీన్‌పూర్ మండల పరిధిలోని సర్వే నంబర్లు 1112, 630, 991, 1042లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా అధికారులు ఈ చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, ప్రభుత్వ భూములను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం... తహసీల్దార్ వెంకటేష్ ఈ సందర్భంగా అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ప్రభుత్వ ఆస్తుల జోలికొస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ భూముల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

ఆక్రమణలకు శాశ్వత అడ్డుకట్ట పడేనా... రెవెన్యూ అధికారులు వరుసగా చేపడుతున్న కూల్చివేతలతో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందా అనే చర్చ స్థానికంగా మొదలైంది. కేవలం కూల్చివేతలతో సరిపెట్టకుండా, తొలగించిన స్థలాల్లో తిరిగి ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల హద్దులను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని, ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన నిఘా ఉంచాలని అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇదే దూకుడు కొనసాగిస్తే ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మార్గం సుగమమవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పుస్తక పఠనంతో విజ్ఞానం,వ్యక్తిత్వ వికాసం



పరకాల, నేటిధాత్రి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల,వరకాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రంథాలయంలో వివిధ అకాడమిక్, సాహిత్య, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచినట్లు కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ జి.రాజేశ్వర్ కుమార్ తెలిపారు.నవంబర్ 14 నుంచి 20 వరకు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించిన తర్వాతే నియామకాలు చేపట్టాలి



డెస్క్, నేటిధాత్రి: విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తర్వాతనే రెగ్యులర్ ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్.వై.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు సుబేదారిలోని కేయూ పీజీ కళాశాలలో ప్రధాన కార్యదర్శి నరేంద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన పార్టీ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల ఉద్యోగ భద్రతకి హామీ ఇవ్వకుండా, వారి వేతన సమస్యలను పరిష్కరించకుండా రెగ్యులర్ నియామకాలు ఎలా చేపడుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు..పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఉన్నత విద్యామండలికి, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే పార్ట్ టైం అధ్యాపకులకి నెలకి 50వేల రూపాయల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కూడా అమలు చేయకుండా పార్ట్ టైం అధ్యాపకులని మోసం చేశారని విమర్శించారు. దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో అతి తక్కువ వేతనాలకి పనిచేస్తూ బోధనా భారాన్ని మోస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తరువాతే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఉద్యమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజీ నాయక్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ వెన్నంపల్లి విజయ్ కుమార్ డాక్టర్ శేషు డాక్టర్ సరిత డాక్టర్ కిరణ్ డాక్టర్ శంకర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ విజయ డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ బిక్షపతి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటు నమోదు కు ఫోన్ కాల్ వస్తే నమ్మవద్దు 9032607858

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, నేటిధాత్రి: డిగ్రీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులకు నిరంజన్ రెడ్డి కార్యాలయం నుండి ఫోన్ చేస్తున్నాము వెంటనే మీ ఐడీ,ఒరిజినల్ సర్టిఫికెట్స్ మాకు అందజేయాలని ఫోన్ నంబర్ 9032607858 నుండి కాల్స్ చేస్తున్నారని ఇట్టి ఫోన్ నంబరుకు మా బీ ఆర్ ఎస్ కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని ఫేక్ కాల్స్ కు గ్రాడ్యుయేట్ లు నమ్మవద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి సూచించారు డిగ్రీ పూర్తి చేసిన వారికి ఎమ్మెల్సీ ఓటు నమోదును ప్రక్రియను విచారణ చేయుటకు ప్రభుత్వ అధికారులే నేరుగా మిమ్మల్ని సంప్రదిస్తారని మాజీ మంత్రి తెలిపారు. ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండి మీకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం అందజేయవద్దని మాజీ మంత్రి కోరారు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాట్రేవుల కుమార్ నియామకం.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాట్రేవుల కుమార్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా నియమించారు. 2001 సంవత్సరం నుంచే ఉమ్మడి చిట్యాల మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ కీలక భూమిక పోషించిన కాట్రేవుల కుమార్‌కు జిల్లా కార్యదర్శి పదవి దక్కడం పట్ల పలువురు ఉద్యమకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కాట్రేవుల కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్, చిట్యాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జన్నె యుగేందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజూ ఘనంగా నాగుల చవితి వేడుకలు

అయ్యప్ప స్వాములు, భక్తులకు భారీ అన్నదాన వితరణ



కోదాడ, నేటిధాత్రి: మండల పరిధిలోని నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్ లో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నాగుల చవితి పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పండుగను పురస్కరించుకొని శనివారం రెండవ రోజు కూడా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తుల రద్దీ నెలకొంది. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య స్వామి వారి ప్రత్యేక విశేషాలు భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి బిక్ష అన్నదానం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



మృతి చెందినసుక్కసువర్ణ కు నివాళులు అర్పించిన



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి పట్టణం లో 11వ వార్డుకు చెందిన సుక్క పెంటయ్య సతీమణి సుక్క సువర్ణ శనివారం నాడు మృతి చెందారు ఈవిషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సుక్క సువర్ణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈమేరకు మృతు రాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు మాజీ మంత్రి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ బీ ఆర్ ఎస్ నేతలు వాకిటి శ్రీధర్ శ్రీనివాసులు, జనంపేట శ్రీను, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

ఆకలితో ఎవరూ ఉండకూడదే లక్ష్యం.

శేరిలింగంపల్లి, నేటిధాత్రి:



చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం నుంచే ఈ మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, బాలల దినోత్సవం సందర్భంగా చిన్నపిల్లలకు మాక్స్ఫర్ స్వీట్ ప్యాకెట్లు లు హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండ విజయ్ కుమార్ అందజేశారు. ప్రజలకు కడుపునిండా, ప్రేమతో అన్నప్రసాదం వడ్డించారు. వేడి వేడి అన్నం, పప్పు, కూరలు, పులిహోర, పెరుగన్నంతో పాటు మంచినీటిని కూడా అందించారు. భోజనం చేసిన వారందరూ ఫౌండేషన్ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. హోప్ ఫౌండేషన్ అంటేనే ఆశ అని, ఆ ఆశను ప్రతి పేదవాడిలో నింపడమే తమ బాధ్యత అని కొండా విజయ్ కుమార్ అన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా జరిగే ఈ అన్నదానానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన వితరణలో పాలుపంచుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.



సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం భక్తిశ్రద్ధలతో వరి కోత ప్రారంభం

11 ఏళ్లుగా కొనసాగుతున్న పవిత్ర సంప్రదాయం

భక్తిగీతాల నడుమ కోత పనులు



భూపాలపల్లి, నేటిధాత్రి: భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవంలో సమర్పించే కోటి తలంబ్రాల తయారీ కోసం ప్రత్యేకంగా సాగు చేసిన వరి పంట కోత కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శ్రీరామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.భక్తమండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామదాసు తిరుపతమ్మ--తిరుపతి దంపతులు తమ సొంత వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు, నియమనిష్ఠలతో వరి పంటను సాగు చేశారు. పంట చేతికి రావడంతో భక్తమండలి సభ్యులు, మహిళా భక్తుల సహకారంతో కోత పనులను ప్రారంభించారు. రెండు రోజుల పాటు భక్తిగీతాల ఆలాపన మధ్య ఈ కార్యక్రమం కొనసాగనుంది.కోత అనంతరం ధాన్యాన్ని కోటి తలంబ్రాల తయారీ కోసం భక్తులకు పంపిణీ చేయనున్నారు. భక్తులు స్వయంగా చేతులతో వరి ఒలిచి సిద్ధం చేసిన బియ్యాన్ని భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాలుగా వినియోగించనున్నారు.గత 11 సంవత్సరాలుగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహకరిస్తున్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సీతారామచంద్రుల ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

జస్టిస్ చిన్నస్వామి కర్ణన్ మరణం సందర్భంగా సంతాపం



భూపాలపల్లి, నేటిధాత్రి: జస్టిస్ చిన్నస్వామి స్వామినాథ కర్ణన్ అనారోగ్యంతో చెన్నైలో పరమావధించారు ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రముఖ న్యాయవాదులు ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలుయజేసీ ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్ మాజీ బార్ అసోసియేషన్ ట్రెజరి మంగళపల్లి రాజ్ కుమార్, మల్యాల సాంబశివుడు జిల్లా నాయకులు, పారానంది సురేందర్ జిల్లా జనరల్ సెక్రటరీ), మేదరి మానస తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు

అక్రమ భూసేకరణ ప్రకటనను తక్షణమే రద్దు చేయాలి- సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజపల్లి గ్రామంలో కాకతీయ కాలువ-మూడు (వరుద కాలువ) నిర్మాణం పేరుతో పేద రైతుల భూములను బలవంతంగా సేకరించేందుకు అధికారులు జారీ చేసిన ప్రాథమిక ప్రకటనను తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కరీంనగర్ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. దేశరాజపల్లి గ్రామంలో కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధిత రైతులను సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మండల కార్యదర్శి రవీందర్ రెడ్డితో కలిసి ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి భూముల రక్షణ కోసం జరిగే పోరాటంలో సంపూర్ణ మద్దతు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశరాజపల్లి గ్రామంలో భూసేకరణకు సంబంధించి జిల్లా రెండవ అడిషనల్ సెషన్స్ కోర్టు (కరీంనగర్) నందు కేసు నెం. 7/24 పెండింగ్‌లో ఉందని, కోర్టులో కేసు విచారణలో ఉండగానే, 27.10.2026 తేదీన పత్రికా ప్రకటన (ప్రొసీడింగ్ నం GI/3168/2026) ద్వారా మళ్ళీ భూసేకరణకు పూనుకోవడం ముమ్మాటికీ కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని, గతంలో 2022లో (ప్రొసీడింగ్ నం: GI/109/2022) భూసేకరణకు ప్రయత్నించినప్పుడు గ్రామ పంచాయతీ తీర్మానం, గ్రామ సభ వ్యతిరేకత మరియు రైతుల కోర్టు ఆశ్రయంతో అధికారులు వెనక్కి తగ్గారని, అప్పట్లోనే ఈప్రాజెక్టు రద్దయిందని అధికారులు కోర్టుకు తెలిపారు. ఇప్పుడు మళ్ళీ అదే ప్రాజెక్టు పేరుతో నోటిఫికేషన్ ఇవ్వడం రైతులను మోసం చేయడమే. గ్రామంలోని పేద రైతులకు ఈవరుద కాలువ వల్ల ఎలాంటి లాభం లేదని, పైగా ఎల్లమ్మ చెరువు (గడియారం) కింద ఉన్న తమ వ్యవసాయ భూములకు ఈకాలువ వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని, గతంలోనే సర్వే నెంబర్లు 449, 450, 451, 457, 459, 460, 461, 341, 361, 400 లలో రెండు రైల్వే లైన్ల నిర్మాణం కోసం ఈగ్రామ రైతులు తమ విలువైన భూములను కోల్పోయారని, మిగిలిన కొద్దిపాటి భూమిని కూడా లాక్కుంటే పేద రైతులు రోడ్డున పడే ప్రమాదం ఉందని, ఈవిషయంపై గ్రామ రైతులు ఇప్పటికే 09.11.2026 తేదీన కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి 27.10.2026 నాటి భూసేకరణ ప్రాథమిక ప్రకటనను రద్దు చేయాలని, పేద రైతుల జీవనోపాధిని కాపాడాలని సీపీఐ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ హెచ్చరించారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బాలల గ్రామసభలు

20 గ్రామపంచాయతీల్లో బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా సమావేశాలు

కాన్మూర్ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీపతి బాపు రావు



జైపూర్, నేటిధాత్రి: బాలల హక్కుల పరిరక్షణ,వారి సమస్యల గుర్తింపు, పరిష్కారానికి గ్రామస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీపతి బాపు రావు సూచించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జైపూర్ మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక బాలల గ్రామసభలను నిర్వహించారు.ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో పిల్లల సమస్యలు,వారి హక్కులు, విద్య,ఆరోగ్యం,భద్రత తదితర అంశాలపై చర్చించారు.కాన్మూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక బాలల గ్రామసభకు ఎంపీడీవో శ్రీపతి బాపు రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల గ్రామపంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.బాలల సమస్యలను కేవలం బాలల దినోత్సవానికే పరిమితం చేయకుండా,ప్రతి రెండు మూడు నెలలకోసారి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు.ముఖ్యంగా కౌమారదశలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆరోగ్యం,వ్యక్తిగత భద్రత, విద్యకు సంబంధించిన అంశాలపై గ్రామసభలో ప్రత్యేకంగా చర్చించారు.బాలికలకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు,వారు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి తగిన సహకారం అందించాలని సూచించారు.పిల్లలకు అనుకూలమైన,సురక్షితమైన వాతావరణాన్ని గ్రామాల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.బాలల అభిప్రాయాలకు గ్రామసభల్లో ప్రాధాన్యత కల్పించడం,వారు స్వేచ్ఛగా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పించడం ద్వారా గ్రామస్థాయిలో బాలల సంక్షేమానికి మరింత మెరుగైన చర్యలు తీసుకోవచ్చని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.ఈ ప్రత్యేక బాలల గ్రామసభల్లో మండలంలోని 20 గ్రామపంచాయతీల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారుల ప్రత్యేక దృష్టి

తహసిల్దార్ కార్యాలయంలో అవకతవకలు లేకుండా విద్యార్థులకు క్షణాల్లో సర్టిఫికెట్లు

నడికూడ తహసిల్దార్ కార్యాలయంలో దళారుల దందాకు బ్రేకులు.

తహసిల్దార్ విధుల నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా ప్రతినిధులు.



నడికూడ, నేటిధాత్రి: మండలంలోని 15 గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తహసిల్దార్ ఆదేశానుసారం నడికూడ మండల రెవెన్యూ అధికారులు 15 గ్రామాలలో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు, అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో తహసిల్దార్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో పర్యటిస్తూ భూ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నదని ప్రజా ప్రతినిధులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులకు ప్రజలకు ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా అప్లై చేసుకున్న క్షణాల్లో పరిమితి కాలాన్ని బట్టి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతున్నదని, ఎలాంటి అవకతవకలు లేకుండా సర్టిఫికెట్ సరైన సమయానికి ఇవ్వడం సంతోషకరంగా ఉందని, విద్యార్థులు పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా నడికూడ తహసిల్దార్ కార్యాలయంలో దళారీ దందాకు తహసిల్దార్ రాణి బ్రేకులు వేశారు.నిబంధన ప్రకారం ఏదైనా రిజిస్ట్రేషన్లు రూల్స్ ప్రకారమే సర్టిఫికెట్లు మంజూరు చేయడం తప్ప దళారీ దందాను నేను ప్రోత్సహించేది లేదు అంటూ తెగేసి చెప్పడంతో దళారి దందాకు బ్రేకులు పడ్డట్లు అయింది. తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తహసిల్దార్ రాణి వారానికి రెండు పర్యాయాలు సమావేశం ఏర్పాటు చేసి కార్యాలయంలో ఎలాంటి అవినీతి కి ఏ అధికారి పాల్పడవద్దు అని ఆదేశాలు చేయడం పట్ల తొందరగా పనులు అవుతున్నాయని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ తహసిల్దార్ రాణిని అభినందిస్తున్నారు.

చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



నడిగూడెం, నేటిధాత్రి: బాలల హక్కులకు భంగం కలగనివ్వకుండా బాలల హక్కుల కొరకు పరితపించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసభను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని,ఆ లక్ష్యాన్ని చేరుకొనుటకు ఇష్టంతో చదువుకోవాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.విద్యా ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం,పలు అంశాలపై బాలలకు అవగాహన కల్పించారు.బాల సభలో విద్యార్థులు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్,వార్డెన్ లతీమూన్,వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,అంగన్వాడి టీచర్లు సవిత, కొండలమ్మ,శకుంతల, స్వర్ణ కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,,వివో లావణ్య,ఆశా కార్యకర్తలు సునీత, శ్రీ లక్ష్మి జూనియర్ అసిస్టెంట్ వంశీ,విద్యార్థులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ వైఖరిపై బీజేపీ నేతల తీవ్ర ఆగ్రహం

బిజెపి నాయకుల రాస్తారోకో



భూపాలపల్లి, నేటిధాత్రి: భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు గీత సంపత్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తూ హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన కార్యక్రమాలకు వేదిక కల్పిస్తున్నారని ఆరోపించారు.విదేశీ శక్తులకు దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రయత్నాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడుల పేరుతో దేశ ఆర్థిక, విద్యా, సాంస్కృతిక వ్యవస్థలపై విదేశీ ప్రభావాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బ్రిటిష్ పాలకులు గతంలో భారతదేశాన్ని పాలించి దేశ సంపదను దోచుకున్న తరహాలోనే మళ్లీ విదేశీ శక్తులకు అవకాశం కల్పించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని, దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం సరికాదన్నారు.దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే భారతదేశ ప్రజలు, తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దేశ గౌరవం, సార్వభౌమత్వం కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి బట్టు రవి, మారెళ్ళ సేనాపతి జిల్లా నాయకులు ఊరటి మునీందర్, తాటి కంటి రవికుమార్ ,వట్టెం తిరుపతి , తుమ్మేటి రామ్ రెడ్డి మేనం తిరుపతి, ,బీజేపీఎం జిల్లా అధ్యక్షుడు ఉడుత నాగరాజు, బిజెపి రూరల్ మండల అధ్యక్షులు పులిగుజా రాజు కరివేద మనోహర్ రెడ్డి అసశీ సురేష్ బుర్ర సాయి నాంపల్లి కుమార్ పొన్నాల కొమురయ్య తాండ్ర హరీష్ దేశెట్టి సునీల్ దేశిని రాజు గట్ల శ్రీనివాస్ రాసకట్ల సందీప్ పొన్న శ్రీనివాస్ దూలశీ మొండయ్య పాసిగంటి రాజేందర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది:

టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు అవినాష్ భూమన్నకు ఘన సన్మానం

మండల అధ్యక్షుడు విశ్వంభర్ రెడ్డి



జైపూర్, నేటిధాత్రి: జర్నలిస్టుల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆ పార్టీ జైపూర్ మండల అధ్యక్షుడు చల్లా విశ్వంబర్‌రెడ్డి అన్నారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జైపూర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు,జైపూర్ జర్నలిస్టు జేఏసీ చైర్మన్ దుస్స అవినాష్ భూమన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చల్లా విశ్వంబర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమన్నారు.జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీలు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.జైపూర్ మండల జర్నలిస్టుల సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపించే అవకాశం అవినాష్ భూమన్నకు లభించడం సంతోషకరమని పేర్కొన్నారు.జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ ఇళ్ల స్థలాలు,గృహ నిర్మాణం,ప్రెస్‌క్లబ్ భవనం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో అవసరమైన సహకారం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు.అనంతరం అవినాష్ భూమన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్ర,జిల్లా నాయకులకు,తన ఎన్నికకు సహకరించిన జైపూర్ మండల జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మండల జర్నలిస్టుల ఐక్యతే తనకు ప్రధాన బలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కూన భాస్కర్,అంజనగౌడ్, ఉపసర్పంచ్ ఇరిగిరాల శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాలా సంపత్‌రెడ్డి,రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుంది-కోల రమేష్



రామడుగు, నేటిధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటూ ఆదుకుంటుందని కరీంనగర్ జిల్లా రామడుగు ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్ అన్నారు. మండలంలోని షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన నమావేశంలో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం కోసమే స్మార్ట్ కార్డులు పంపిణీ బోగస్ కార్డుల అడ్డుకట్టతొ పాటు తొమ్మిది రకాల సెక్యూరిటీ ఫ్యూచర్లతో పకడ్బందీగా తయారు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల గుర్తింపు కోసం ఒకే కార్డు విధానం ప్రవేశ పెట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విడతలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. లబ్ధిదారులు సమన్వయంతో ఉండాలని కోరారు. ప్రపంచం హెల్త్‌నో ప్రభావం కొనసాగుతుందని దాని ఫలితంగా రాష్ట్రంలో కరువు ఛాయలు ఏర్పడుతున్నాయని వాటిని ఎదుర్కొనడం కోసం ప్రజలంతా అప్రమత్తతతో ఉండి ప్రతి నీటిబొట్టును కాపాడుకోవాలని కోరారు. విబిజిరామ్జి పథకం సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందే విధంగా గ్రామంలోని పనులను గుర్తించి గ్రామ అభివృద్ధికి సైతం తోడ్పడాలని కోరారు. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాలను ఆదుకోవడం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత సిలిండర్ పంపిణీ లాంటి అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచులు గునుకొండ శైలజ, వేల్పుల మల్లేశం, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగం, గునుకొండ అశోక్ కుమార్, ఉపసర్పంచులు చిరుత అంజయ్య, కటకం మనీష్, నాయకులు నేరెళ్ల ఆంజనేయులు, బొమ్మరవేణి తిరుపతి, రాళ్ల బండి సంతోష్ రెడ్డి, లేఖరాజు, పెంటి శంకర్, రవి, జిపిఓ మహేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక నవభారత నిర్మాత పండిట్ జవ హర్లాల్ నెహ్రూ



నెహ్రూ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, నేటిధాత్రి: ఆధునిక నవ భారత నిర్మా ణంలో పండిట్ జవ హర్లాల్ నెహ్రూ కీలక పాత్ర అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు జయంతి సంద ర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించా రు ఈ సందర్భంగా బుచ్చి రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో గాని తదనంతరం నవభా రత నిర్మాణంలో నెహ్రూ పాత్ర కీలకమైనది. ప్రజా స్వామ్యం సమానత్వం ఆధునిక శాస్త్రీయ ప్రగతిశీల భారతదేశం నెహ్రు కళ అన్నారు నెహ్రూ ఆశయా లు నేటి యువతకు స్ఫూర్తి దాయకం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ కుసుమ శరత్ బాసని ప్రకాష్ చింతల రవిపాల్ చిందం రవి మారపల్లి కొత్తపెల్లి రవీందర్, కట్టయ్య ,ప్రపంచ రెడ్డి శంకరాచారి వరదరాజు చిరంజీవి పత్తి శీను కుమార్ తదితరులు పాల్గొన్నారు

సామూహిక నిధి విపత్సాయం బీమా డబ్బులు అందజేత



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మండలం కమ్మపెల్లి గ్రామంలో గల నేతాజీ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు గంగిడి రాజిరెడ్డి అధ్యక్షతన సంఘ సభ్యుడు జన్ను శ్రీను భార్య సంధ్యకు దుగ్గొండి పురుషుల పొదుపు సమితి ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్ చేతుల మీదుగా సామూహిక,అభయనిధి పథకాల విపత్సాయం అందజేశారు.అధ్యక్షుడు గంగిడి రాజిరెడ్డి మాట్లాడుతూ సంఘం సభ్యుడు ఇటీవల జన్ను శ్రీను మరణించగా సామూహిక నిధి పథకం భీమా రూ.70 వేలు,అభయానిధి పథకం భీమా రూ. 10 వేలు మొత్తం 80 వేలు రూపాయలను మృతుని భార్య సంధ్యకు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పంజాల భాస్కర్, పాలకవర్గ సభ్యులు పెండ్యాల మల్లేశం,చిట్టోజు రాము,వల్గుబెల్లి మోహన్ రెడ్డి,మిట్టగడపల సాంబయ్య,ఓదెల రవి, మేర్గు రాజు,గట్టు రామదాసు,అన్నం లింగారెడ్డి,దూపటి చంద్రమౌళి, గణకులు దూపటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలాజీ విద్యార్థుల బోధన..



విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం

నర్సంపేట, నేటిధాత్రి: భారత తొలి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం పురస్కరించుకుని నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిట్స్ ఏఓ సురేశ్ హాజరయ్యారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ ఉన్నతాధికారులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణ, బోధన తీరును సమర్థవంతంగా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.

బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు వీరే.. స్వయం పరిపాలనలో భాగంగా డీఈఓగా శశాంక్, ఎంఈఓగా బి. ప్రశాంత్, ప్రిన్సిపాల్‌గా బి. గణేష్, వైస్ ప్రిన్సిపాల్‌గా ఎస్. అనన్య వ్యవహరిస్తూ పాఠశాల పాలనా బాధ్యతలను పర్యవేక్షించారు. మిగిలిన విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఎంతో ఉత్సాహంగా పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించడమే స్వయం పరిపాలన దినోత్సవ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నెహ్రూజీ జీవిత విశేషాలను, పిల్లలపై ఆయనకున్న అపారమైన ప్రేమను వివరిస్తూ.. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొని, తమ ప్రతిభను చాటుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

నెహ్రూ ఆశయాన్ని మనం కొనసాగించాలి



నేటి బాలలే రేపటి పౌరులు

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పత్తి పాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినో త్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతి థిగా సర్పంచ్ గజ్జి ఐల య్య,ఉప సర్పంచ్, తుడుం రాజు హాజరై చాచా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు.అనంతరం పాఠశాల కార్యదర్శి రాజారాం ఆధ్వ ర్యంలో విద్యార్థులతో మాక్ గ్రామసభ నిర్వహించారు. పిల్లలు సర్పంచ్, ఉప సర్పం చ్ , వార్డు మెంబర్లు, కార్య దర్శిగా ఏర్పడి గ్రామంలో రోడ్లు, మంచినీరు, పాఠశాల అభివృద్ధి, పారిశుద్ధ్యం గురించి చక్కగా చర్చిం చారు. చిన్నారులు మాట్లా డిన తీరు చూసి అందరూ ఆశ్చర్యపోయి చప్పట్లు కొట్టారు. సర్పంచ్ గజ్జి ఐలయ్య మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధా



నమంత్రి, పిల్లల చాచా జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం. ఆయనకు పిల్లలంటే ఎంతో ప్రేమ. అందుకే ఆయ న పుట్టినరోజును మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం.నేటి బాలలే రేపటి పౌరులు ఆయన చెప్పారు. ఆ ఆశ యాన్ని మనం కొనసాగిం చాలి.మన పత్తిపాక పిల్లలు కూడా బాగా చదువుకొని, క్రమశిక్షణతో పెరిగి రేపు గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలి. పిల్లల చదువు కోసం గ్రామ పంచా యతీ ఎప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. అనం తరం మాక్ గ్రామసభను చక్కగా నిర్వహించిన విద్యార్థులకు, పాల్గొన్న చిన్నారులందరికీ సర్పంచ్, ఉప సర్పంచ్ చేతుల మీదుగా బహు మతిగా పెన్నులు, గిఫ్టులు అందజే శారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి, శ్రీనివాస్, ఉపా ధ్యాయులు అంజని, షేక్ చాను పాషా, అనిత, విజయ,రఘు, సోంబాబు శర్మ, రమాదేవి, కిరణ్మయి, విజయ్ కుమార్, అంగ న్వాడీ టీచర్లు రమా దేవి,స్వప్న,చంద్రకళ, విద్యార్థులు,వార్డు మెంబర్లు,గ్రామస్తులు తదితరులు.

భారత ప్రగతికి బాటలు వేసిన మహనీయుడు నెహ్రూ

▶▶ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట, నేటిధాత్రి: విద్య, విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వేసిన పునాదులే నేటి భారత ప్రగతికి బాటలు వేశాయని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు. ఆధునిక భారత నిర్మాత నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం, లౌకికవాదం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ, సృజనాత్మకత దాగి ఉంటాయని నెహ్రూ బలంగా విశ్వసించేవారని చైర్‌పర్సన్ గుర్తుచేశారు. బాలల హక్కులను పరిరక్షిస్తూ, వారికి భయంలేని బాల్యాన్ని అందించి వివక్ష లేని సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే చాచా నెహ్రూకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొంటూ బాలలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల సాంబయ్య గౌడ్, అధికార ప్రతినిధి ఎర్ర యాకూబ్ రెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, శ్రీరామోజు రోజా రాణి, పొన్నాల మనిషా ప్రకాష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నాయకులు గుడిపూడి అరుణ, కుంకిస అరుణ, గద్ద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితోనే వ్యాధులకు దూరం: ప్రిన్సిపాల్ మల్లం నవీన్

▶▶ ఘనంగా ప్రపంచ మధుమేహ దినోత్సవ వేడుకలు...



నర్సంపేట, నేటిధాత్రి: మధుమేహంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రముఖ వైద్య నిపుణుడు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బి. శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం వల్ల నేటి సమాజంలో మధుమేహం ప్రధాన ఆరోగ్య సమస్యగా మారిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, తాము తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, సమాజానికి చేరవేయాలని పిలుపునిచ్చారు.లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ బి. శంకర్ ముఖ్య అతిథి డాక్టర్ బి. శంకర్ మాట్లాడుతూ.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అసాధారణంగా పెరగడం వల్ల మధుమేహం వస్తుందని వివరించారు. తరచుగా దాహం వేయడం, ఎక్కువసార్లు మూత్రవిసర్జన, అధిక అలసట, అకారణంగా బరువు తగ్గడం, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కళ్ళు, నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే టైప్-2 మధుమేహాన్ని నివారించవచ్చని సూచించారు.సమాజంలో ఆరోగ్య చైతన్యం తీసుకురావాలి.కార్యక్రమ కన్వీనర్, లైఫ్ సైన్సెస్ ఇన్‌చార్జి డాక్టర్ ఎం. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో పాటు సామాజిక, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ సదస్సు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు గ్లోరీ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. రమేష్, అధ్యాపకులు రజిత, డాక్టర్ భద్ర భూక్యా, డాక్టర్ మోహన్, డాక్టర్ రాజేందర్, ఏ. రాకేష్, ఎం.డి. నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డు మాయం!

▶▶ రూ. కోట్ల విలువైన భూమిపై అక్రమార్కుల కన్ను..

▶▶ రక్షణ చేపట్టాలని స్థానికుల డిమాండ్.



బాలానగర్, నేటిధాత్రి: జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమికి రక్షణ కరువవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయం వెనుక భాగంలో 209 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం




ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి విలువ ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం కోట్ల రూపాయల్లో ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గతంలో కొందరు వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు కొనుగోలుదారులు అక్కడ ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు రెవెన్యూ అధికారులు శుక్రవారం అక్కడ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి అని, ఇందులో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని బోర్డుపై హెచ్చరికలు జారీ చేశారు. అయితే అధికారులు బోర్డు ఏర్పాటు చేసిన కొన్ని గంటల్లోనే గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే దానిని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమి అని అధికారులు స్పష్టంగా సూచించినప్పటికీ బోర్డును తొలగించడం వెనుక ఎవరి హస్తం ఉందనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కొంత భూమి ప్లాట్ల రూపంలో విక్రయానికి గురై, మరికొన్ని చోట్ల నిర్మాణాలు జరిగిన నేపథ్యంలో మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయేమోనని ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమి హద్దులను గుర్తించి పటిష్ఠమైన రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సూచిక బోర్డును తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతోపాటుప్రభుత్వ భూమిలో అక్రమంగా జరిగిన క్రయవిక్రయాలు, నిర్మాణాలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విలువైన ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరుతున్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి పాల్పడిన రైస్ మిల్ యజమాని అరెస్ట్ -- రిమాండ్.



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో 05.11.2026 గురువారం రోజున వాసవి ఎంటర్‌ప్రైజెస్ వద్ద ఈటిఎఫ్ హైదరాబాద్ అధికారులకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా, అశోక్ లేలాండ్ వాహనం నం. AP-09-TA-9411లో అక్రమంగా తరలిస్తున్న 23.80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వాహన డ్రైవర్ కుర్ర తిరుపతి వివిధ గ్రామాల నుండి పీడీఎస్ బియ్యాన్ని కిలోకు రూ.20 చొప్పున కొనుగోలు చేసి, కోర్కల్ గ్రామానికి చెందిన వాసవి రైస్ మిల్ యజమాని నార్ల వెంకటేశ్వర్లుకు కిలోకు రూ.25 చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఆ బియ్యాన్ని కోళ్ల ఫారాలకు కిలోకు రూ.30 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లును తేదీ 13.11.2026 రోజున వీణవంక పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. గతంలో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లు వీణవంక పోలీస్ స్టేషన్ లో ప్రభుత్వానికి చెందిన 12,914.83 క్వింటాళ్ల ధాన్యం విలువ రూ.4,16,83,097/- దుర్వినియోగం, మోసం మరియు నిత్యావసర వస్తువుల చట్ట ఉల్లంఘనకు సంబంధించి కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో, ప్రస్తుత కేసులో అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి విక్రయించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: రామకృష్ణాపూర్ సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం వివిధ ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు.వివిధ కళా సాంస్కృతిక ప్రదర్శనలతో చిన్నారులు అలరించగా, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు ఉల్లాసభరితంగా సాగాయి. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈదునూరి సారంగరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సూచించారు. తోటి వారితో స్నేహభావంతో మెలుగుతూ, పెద్దల పట్ల గౌరవం, గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలని తెలిపారు. అలాగే దైవభక్తి, నైతిక విలువలను జీవితంలో భాగంగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీసీ అల్దాస్ జానయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలి

▶▶ గౌడ ఆడబిడ్డను వేధించిన ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారించాలి

▶▶ మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ



నర్సంపేట, నేటిధాత్రి: హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజస్వినిని వేధింపులకు గురిచేసిన వీసీ అల్దాస్ జానయ్యను తక్షణమే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్సార్ ఒకేషనల్ కళాశాలలో జరిగిన మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత కొంతకాలంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజస్వినిని వీసీ జానయ్య ఫోన్ ద్వారా, అసభ్యకరమైన భాషతో మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు బహిరంగంగా మీడియా ముందుకు రావడంతో పాటు, డీజీపీకి మరియు పలు ప్రజాసంఘాలకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అణగారిన వర్గానికి చెందిన గౌడ ఆడబిడ్డను వేధించిన వీసీపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మోకుదెబ్బ నర్సంపేట పట్టణ కమిటీని నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, నర్సంపేట మండల అధ్యక్షుడు జనగాం మల్లికార్జున్ గౌడ్, జిల్లా నాయకులు గంధసిరి సామ్రాజ్యం గౌడ్, చింత రాజు గౌడ్, దుపటి సుమన్ గౌడ్, పులి తిరుపతి గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్, మర్ద రవి గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, గంధం శ్రీనివాస్ గౌడ్, గోడిశాల గిరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ పాల్గొనడాన్ని నిరసిస్తూ ములుగు బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన -- రాహుల్ గాంధీ గో బ్యాక్



ములుగుటౌన్, నేటిధాత్రి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి కాదు.. తెలంగాణ ప్రజలకు బాధ్యత వహించాలి -- బీజేపీ నేతల డిమాండ్ హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్' కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొనడాన్ని నిరసిస్తూ ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "రాహుల్ గాంధీ గో బ్యాక్" అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.శనివారం ములుగు పట్టణంలోని రాయల్ ప్లాజాలో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలు, జాతీయ సమగ్రత, భారతదేశ ప్రతిష్టకు సంబంధించిన అంశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అలాంటి నాయకుడిని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు ఆహ్వానించడాన్ని ములుగు జిల్లా బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు.దేశ ప్రగతి, భారతదేశ గౌరవాన్ని కాంక్షించే నాయకులు ఎవరైనా హైదరాబాద్‌కు రావడాన్ని బీజేపీ స్వాగతిస్తుందని, అయితే దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా,దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు రాహుల్ గాంధీకి ఈ వేదికపై పాల్గొనే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాకను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.అదేవిధంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని, గాంధీ కుటుంబానికి విధేయుడిగా వ్యవహరించడం మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన హుందాతనంతో వ్యవహరించాలని, బీజేపీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.దేశ గౌరవం కోసం పనిచేస్తున్న బీజేపీ నాయకులపై విమర్శలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. దేశ ప్రయోజనాల విషయంలో బీజేపీ ఎప్పటికీ రాజీపడబోదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, అల్లె శోభన్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, ములుగు మున్సిపాలిటీ అర్బన్ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు మేడుదుల మమన్ ప్రవీణ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం,విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం




నడికూడ, నేటిధాత్రి: మండలంలోని ఎంపీ యుపిఎస్ పులిగిల్ల పాఠశాలలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక బాలసభతో పాటు విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు విద్యార్థులదే పాఠశాల పరిపాలన విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా వివిధ బాధ్యతలను స్వీకరించి ఎంతో ఉత్సాహంగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా పగిడ రిషి,మండల విద్యాధికారిగా హనుమంతు,జిల్లా విద్యాధికారిగా అనిరుద్ వ్యవహరించారు.ఇతర విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తరగతి గదుల్లో పాఠాలు బోధించి,పాఠశాల నిర్వహణలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు,పాఠశాల నిర్వహణ,నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ గురించి ప్రత్యక్ష అనుభవం లభించింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠాలు బోధించడం,బాధ్యతలను చక్కగా నిర్వహించడం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ హర్షం ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.బాలసభతో చిన్నారుల్లో ఆనందోత్సాహాలు ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక బాలసభలో విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ,వివిధ ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిశాయి.పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు అని,ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.చదువుతో పాటు ఆటలు,పాటలు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు వారిలో నాయకత్వ లక్షణాలను, బాధ్యతలను స్వీకరించే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని,అందుకే ఆయనను చాచా నెహ్రూ అని ఆప్యాయంగా పిలిచేవారని తెలిపారు. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైన దశ అని,ఈ దశలోనే మంచి అలవాట్లు,క్రమశిక్షణ, సేవాభావం,దేశభక్తి అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథుల అభినందనలు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ ఐలోని,వార్డు సభ్యులు ఎర్ర సృజన,బొల్లె నరేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వాన మేడం హాజరై విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల ప్రతిభను,స్వయం పరిపాలన దినోత్సవంలో వారి పాత్రలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు ఉమ, పద్మ,కవిత,ప్రదీప్,రాజేష్, రమేష్,కార్తీక్,నిరోషా తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో రెండవ రోజు శనివారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా యాగశాల ప్రదేశంలో అగ్ని ప్రతిష్ఠ, మూల యంత్రం హోమం, విగ్రహాలకు జలాధివాసం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఆవుల తిరుపతి హాజరై గ్రామ ప్రజలకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. బొడ్రాయి ప్రతిష్ఠతో గ్రామంలో సుఖశాంతులు,సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఒకే మూర్తిగా బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో భక్తి వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

శ్రీసత్య సాయి మందిరములో ఆక శీడ భజన



వనపర్తి, నేటిధాత్రి: గ్లోబల్ అఖండ భజన ప్రతి సంవత్సరం నవంబర్ రెండవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రెండవ ఆది వారము సాయంత్రం 6 గంటల వరకు 24 గంటలు ప్రపంచ వ్యాప్తంగా భజనలు ఉంటాయని శ్రీసత్య సాయి సేవ సంస్థ నిర్వాహకులు నరహరి పుల్లయ్య రమేష్ రెడ్డి తెలిపారు శనివారం జరుగు చున్న 52 వ అఖండ భజనలు 1944 లో బెంగుళూరు లో పాతమందిరము మొదటి పూజారి శేష గిరిరావు కుమార్తె లు సుందరమ్మ, శారదమ్మ, కుమార్తెలు శ్రీ సత్య సాయి స్వామి అనుమతితో 5కుటుంబాలవారు గురువారము భజనలు మొదలుపెట్టారు ఒకసం వత్సరము చేసిన తరువాత 1945 లో24 గంటల భజన మొదలు పెట్టారు.తరువాత ఆభజన 1975 వరకు 9 కుటుంబాల వారు 100మంది కొనసాగించారు 1975 స్వామి ఈ భజన కేవలం ప్రపంచములోని అన్ని సమితులవారు భజకేంద్రములలోనూ చేస్తారని ప్రకటించారు. అదేనేటి విశ్వావ్యాప్త అఖండ భజన. ఈ అఖండ భజనల కాలములోనే జానకమ్మ గారి కుమార్తె భాష్యం శమంతక మణి గారు విభూతి పవిత్ర తమీద ఒక పాట ప్రారంభిస్తే దానిని ఒక మంత్రముగ ప్రపంచం లోని అన్ని భజన కేంద్రాలలో భజన తరువాత అందరు చెప్పాలని స్వామి ప్రకటించారని వారు తెలిపారు

శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



▶▶ దేశ ప్రగతికి విద్యార్థులే పునాదులు

ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న



నస్పూర్, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం విద్యానగర్‌లోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థుల ఉత్సాహం,ఆనందోత్సాహాల మధ్య సందడిగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు.ఆటపాటలు, నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని, వారి అభిరుచులు,ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,సృజనాత్మకతను అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో పోటీతత్వం,మేధోశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో పరుగు పందెం, చిత్రలేఖనం, సంగీత కుర్చీ, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తూ, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు,పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బాలల దినోత్సవ వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి బత్తిని రాకేష్ గౌడ్, ఉపాధ్యాయినులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నడిగూడెం, నేటిధాత్రి: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం టేబుల్ టెన్నిస్ రూమ్ ఏర్పాటు చేసి పోటీలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెన్నిస్ క్రీడను ప్రాక్టీస్ చేసుకునేందుకు మెటీరియల్ అందుబాటులో ఉన్నందున విద్యార్థులు పోటీలో పాల్గొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బాలల దినోత్సవం ప్రాధాన్యతను ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిలీ నంబర్ ప్లేట్‌తో తిరుగుతున్న వ్యక్తిపై కేసు నమోదు.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ చౌక్ వద్ద ఎస్సై పి. ఓంపాల్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఉదయం 09:15 గంటల సమయంలో జడలపేట వైపు నుండి ఏపీ 36 ఏవి 0904 నంబర్ ప్లేట్ కలిగిన టీవీఎస్ స్పోర్ట్ ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తిని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. విచారణలో భాగంగా వాహనం యొక్క ఇంజిన్ నంబర్ (DF5AD1261284) మరియు ఛాసిస్ నంబర్ (MD625MF52D1A64055) ఆధారంగా పరిశీలించగా, ఆ వాహనం యొక్క అసలైన రిజిస్ట్రేషన్ నంబర్ ఏపీ 36 ఏ యూ 0904 అని, వెనుక భాగంలో నకిలీ నంబర్ ప్లేట్‌ను (ఏపీ36ఏ వి ఏవి 0904) అమర్చి చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. నిందితుడి వివరాలు: పేరు: ఎలమద్రి నాగరాజు (45), తండ్రి: రాజయ్య వృత్తి: దంపర్ ఆపరేటర్ నివాసం: స్వగ్రామం జూకల్, ప్రస్తుతం కార్ల్ మార్క్స్ కాలనీ, భూపాలపల్లి. విచారణలో వెల్లడైన అంశాలు: నిందితుడిని విచారించగా, తాను ఈ బైక్‌ను 3 సంవత్సరాల క్రితం భూపాలపల్లి కార్ల్ మార్క్స్ కాలనీకి చెందిన ఒక వ్యక్తి వద్ద అట్టి బైక్ కొని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని తెలిపాడు. పోలీసుల జరిమానాల (చలాన్ల) నుండి తప్పించుకోవడానికి మరియు అధికారులను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతోనే అసలు నంబర్‌కు బదులుగా నకిలీ నంబర్ ప్లేట్ తయారు చేయించి వాడుతున్నట్లు అంగీకరించాడు.

పోలీసుల హెచ్చరిక: వాహనం యొక్క అసలు గుర్తింపును దాచిపెట్టి, నకిలీ నంబర్ ప్లేట్‌తో తిరుగుతున్న ఎలమద్రి నాగరాజుపై చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. ఇకముందు ఎవరైనా పోలీసులను తప్పుదోవ పట్టించడానికి సరైన నంబర్ ప్లేట్ లేకుండా గానీ, నకిలీ నంబర్ ప్లేట్లతో గానీ వాహనాలు నడిపితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

ఆర్థిక సహాయం అందజేత



వీణవంక, నేటిధాత్రి: వీణ వంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన తాళ్లపల్లి బస్వయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తమవంతు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు తాళ్లపల్లి పుష్పలీల, 6వ వార్డు సభ్యుడు చేపూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు రాపర్తి సతీష్ గౌడ్, రాపర్తి కొండల్ గౌడ్, తిప్పని మొగిలి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల సది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. తాళ్లపల్లి బసవయ్య కుటుంబానికి తమవంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సహకరించిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

జయ పాఠశాలలో ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు



సూర్యాపేట, నేటిధాత్రి: జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు శనివారం సూర్యాపేట జయ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జయ చిన్నారులు వివిధ జాతీయ నాయకులు, దేవతామూర్తుల అవతారాలతో తయారై వేడుకలకు వన్నె తెచ్చారు. చాచా నెహ్రూ, భరతమాత, మరియు తెలంగాణ తల్లిల రూపాలు వేడుకలకే ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను అలరించాయి. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జె ల్లా పద్మ, బింగి జ్యోతి లు విద్యార్థులను అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు.

బాలసదనం శిశుగృహాన్ని ప్రారంభించిన: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, నేటిధాత్రి:
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాల సదనం మరియు శిశు గృహం ప్రారంభోత్సవం. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి మరియు జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల సదనం మరియు శిశు గృహాల ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాలలో శిశు గృహాలు మరియు 2 బాల సదనాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరీ అనసూర్య (సీతక్క) శనివారం అంతర్జాలం (ఆన్‌లైన్) ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బాల సదనం, శిశు గృహాలను ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రారంభించారు.అనంతరం ముఖ్య అతిథి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అనాథ మరియు నిరాశ్రయ పిల్లలకు మెరుగైన వసతి, విద్య, సంరక్షణ అందించడంలో బాల సదనాలు, శిశు గృహాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే ప్రోత్సహించాలని సూచించారు.ఈ వేడుకల సందర్భంగా చిన్నారులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అడిషనల్ కలెక్టర్ హర్ సింగ్,జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ)నరసింహారావు, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ నందిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) చైర్ పర్సన్ రమణారావు, మరియు సి డబ్ల్యూ సి (సి డబ్ల్యూ సి) సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డి సి పి ఓ) రవికుమార్, బాల సదనం సూపరింటెండెంట్ అక్షిత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాల సదనం సిబ్బంది, సఖీ సెంటర్ , మిషన్ శక్తి మరియు బాలసదన చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాదారం ఎంట్రెన్స్ వద్ద డెలివరీ ఆటోలో అగ్నిప్రమాదం.. తృటిలో తప్పిన ప్రమాదం!



నడిగూడెం, నేటిధాత్రి: సూర్యాపేట నుంచి మునగాల వైపు వెళ్తున్న డెలివరీ ఆటోలో మాదారం గ్రామ ఎంట్రెన్స్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఆటోకు వ్యాపించడంతో దట్టమైన పొగతో పాటు భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న డెలివరీ సిబ్బంది యువకులు సురక్షితంగా బయటపడటంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. అయితే మంటల కారణంగా ఆటో దగ్ధమైంది. యువకులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఎంబీబీఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ రోగులకు వైద్యం చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల కేంద్రంలో ఎంబీబీఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ, ప్రజలకు అల్లోపతి వైద్యం అందిస్తున్న మహమ్మద్ అన్వర్ పాషాపై పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే,తేదీ 23.12.2025 రోజున తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మరియు డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలలో, వీణవంక బస్టాండ్ సమీపంలోని కె. బి. క్లినిక్‌లో ఎంబీబీఎస్ అర్హత లేకుండానే అన్వర్ పాషా రోగులకు అల్లోపతి వైద్యం చేస్తూ, మందులు సూచిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేదీ 13.11.2026న కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

బతుకమ్మ కుంటకు కబ్జా..గ్రామఅఖిలపక్షం ఆగ్రహం

- అధికార పార్టీ అండదండలతోనే 3.31 ఎకరాల ఆక్రమణ
- తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా పట్టని వైనం
- న్యాయం జరగకపోతే రహదారులు దిగ్బంధిస్తాం: గిర్నిబావి గ్రామస్తుల హెచ్చరిక



దుగ్గొండి, నేటిధాత్రి: ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలకు నిలయమైన బతుకమ్మ కుంట కబ్జా కోరల్లో చిక్కుకుంది. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని దుగ్గొండి మండలం మందపల్లి రెవెన్యూ శివారు సర్వే నంబర్ 48లో ఉన్న 3 ఎకరాల 31 గుంటల బతుకమ్మ కుంట అన్యాక్రాంతమవుతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు అక్రమార్కులు కుంట భూమిని దర్జాగా ఆక్రమిస్తున్నారంటూ గిర్నిబావి గ్రామస్తులు గిర్నిబావి గ్రామంతో మండల అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆక్రమణకు గురవుతున్న బతుకమ్మ కుంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు కబ్జాదారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గిర్నిబావి గ్రామానికి చెందిన వలస రామ్మూర్తి మాట్లాడుతూ.. తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగపడుతున్న బతుకమ్మ కుంటను కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. కుంట అన్యాక్రాంతం అవుతున్న విషయంపై ఇప్పటికే స్థానిక తహసీల్దార్, ఆర్డీవోతో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా లిఖితపూర్వకంగా వినతిపత్రాలు అందజేశామని గుర్తు చేశారు. అయినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సర్వే నిర్వహించి, కబ్జాదారుల చెర నుంచి బతుకమ్మ కుంటను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిర్నిబావి గ్రామస్తులందరం ఏకమై పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు సుకేనే రాజేశ్వరరావు, జయపాల్ రెడ్డి, బొబ్బల రాఘవరెడ్డి, భూసాని రమేష్, బాలాజీ, స్వామి, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి.

- డీఆర్డీఎల్ హైదరాబాద్ సైంటిస్ట్ రాజ్‌కుమార్.



పాటన్‌చేరు, నేటిధాత్రి:పరిశోధనా ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో స్కాలర్స్ హైస్కూల్ బీరంగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్కాలర్స్ ఇన్నోవిస్టా--2026' విద్యా ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వర్కింగ్ మోడల్స్, వినూత్న ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి.ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా డీఆర్డీఎల్ హైదరాబాద్ సైంటిస్ట్ 'ఎఫ్' వి. రాజ్‌కుమార్ హాజరై విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కె. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాలు, పరిశోధనలు, నూతన ఆలోచనలపై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇన్నోవిస్టా గొప్ప వేదికగా నిలిచిందన్నారు. కార్యక్రమ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు.

సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులు, పింఛన్ మంజూరి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే.



చిట్యాల, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం లోని జూకల్ గ్రామం లోని బి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు సి ఏం ఆర్ ఎఫ్ మరియుచేయూత పింఛన్ మంజూరి పత్రాలు లబ్ది దారులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వమని అలాగే మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు మహిళలకు వృద్ధులకు యువకులకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారత దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల కల నెరవేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం. రైతులకు రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, మహిళలకు గృహలక్ష్మి మహాలక్ష్మి, వంటి అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తాసిల్దార్ వసంతారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డబ్బేటఅనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మధువంశీకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్, మండల జిల్లా అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు మహిళలు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వివేకవర్ధని పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- ఉపాధ్యాయులుగా మారిన పదో తరగతి విద్యార్థులు.. తోటి విద్యార్థులకు విద్యాబోధన



కేసముద్రం, నేటిధాత్రి:
కేసముద్రం: శ్రీ వివేకవర్ధని పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు రంగురంగుల ఫ్యాషన్ దుస్తులు, సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు వివిధ రకాల సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, సందడి పాఠశాల ప్రాంగణమంతా వండుగ వాతావరణాన్ని నింపాయి.మరోవైపు హైస్కూల్ విద్యార్థులు, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిరోజూ విద్యార్థులుగా యూనిఫామ్ ధరించి, పుస్తకాల సంచులతో తరగతి గదులకు వచ్చే పదో తరగతి విద్యార్థులు ఈరోజు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతి గదుల్లో బాధ్యతగా పాఠాలు బోధిస్తూ, బోధనా అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యాబోధనలోని కష్టాన్ని విద్యార్థులు స్వయంగా తెలుసుకునే అవకాశం కలిగింది.అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు, వారి నవ్వుల్లోనే సమాజ అభివృద్ధి దాగి ఉందన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, చిన్నారులే రేపటి భారతదేశానికి పునాదులని ఆయన విశ్వసించేవారని తెలిపారు. అందుకే పిల్లలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు.ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి వెలికితీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. చదువుతోపాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు ఆసక్తి చూపాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మంచి విలువలు అలవర్చుకొని బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఆటపాటలు, నృత్యాలు, వేషధారణలు, స్వయం పరిపాలన కార్యక్రమాలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బాలల దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం




- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నర్సంపేట నియోజకవర్గంలో 1,187 మందికి చేయూత పెన్షన్ల పంపిణీ:కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట, నేటిధాత్రి: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు అందజేశారు. ఇందులో భాగంగా 133 మంది గీత కార్మికులకు, 130 మంది ఒంటరి మహిళలకు, 638 మంది వితంతువులకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున, 286 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి నెలకు రూ.4,016 చొప్పున పెన్షన్లు మంజూరయ్యాయి.మొత్తం 1,187 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ..."పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు అండగా ఉండాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. చేయూత పింఛన్ ద్వారా నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూస్తాం. ఎవరూ అర్హత ఉండి పింఛన్ కు దూరం కాకూడదు అని ఎమ్మెల్యే దొంతి అన్నారు. ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ప్రతి నెలా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో పింఛన్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకుండా గ్రామాల వారీగా సర్వే చేసి పింఛన్లు మంజూరు చేయిస్తాం. ఎవరికైనా సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడమే చేయూత పింఛన్ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వైవి గణేష్,మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ , వైస్ చైర్మన్ గంధం నరేందర్, ఆర్డీవో ఉమారాణి,డీఆర్డీవో నాగ పద్మజ ,ఎమ్మార్వో రవిచంద్ర రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రావు మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, సంబధిత వార్డు కౌన్సిలర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా పథకం ద్వారా ప్రజా ప్రభుత్వం భరోసా

- పేద కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంగా (ఐ కే జే బి పి) 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'
- దేశంలోనే వినూత్న సంక్షేమ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం శ్రీకారం
- నవంబర్ 19న ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- జగిత్యాల జిల్లాలో సుమారు 2.85 లక్షల కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరేలా కార్యాచరణ
- అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యేక దృష్టి



జగిత్యాల, నేటిధాత్రి: జగిత్యాల జిల్లాలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుటుంబానికి ఆధారంగా నిలిచే కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ను ప్రవేశపెడుతోంది.కుటుంబ పెద్దను కోల్పోయిన విషాద సమయంలో ఆ కుటుంబం జీవనోపాధి కోసం ఇతరులపై ఆధారపడకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించనుంది. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కుటుంబానికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా భరోసా.... సాధారణంగా కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనారోగ్యం, ప్రమాదం లేదా ఇతర కారణాలతో మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా పేద కుటుంబాల్లో కుటుంబ పెద్ద మరణం ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల పోషణ, గృహ అవసరాలు, అప్పుల చెల్లింపులు వంటి బాధ్యతలు భారంగా మారుతాయి. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవించే కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది.ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. కుటుంబానికి సంపాదన అందించే వ్యక్తి మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా మొత్తం అందించడం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం కల్పించనుంది.కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రాణానికి ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, ఆయనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం ఈ పథకం ప్రత్యేకత. కష్టకాలంలో ప్రభుత్వం తమకు అండగా ఉంటుందనే నమ్మకాన్ని పేద కుటుంబాల్లో కల్పించడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఆశయం.

కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ఈ అవకాశం.... ఈ పథకంలో కులం, మతం, ఆదాయం వంటి భేదాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కుటుంబంలో ఉపాధి పొందుతూ కుటుంబ పోషణకు తోడ్పడుతున్న అర్హత కలిగిన వ్యక్తికి ఈ జీవిత బీమా వర్తిస్తుంది. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన కుటుంబ సంపాదన సభ్యుడిని బీమా పరిధిలోకి తీసుకోనున్నారు. అర్హత కలిగిన కుటుంబాలు తమకు అనుకూలమైన వ్యక్తిని బీమా కోసం ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు.ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నట్లయితే, వారిలో ఎవరికి జీవిత బీమా రక్షణ కల్పించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చు. తద్వారా ప్రతి కుటుంబానికి తమ పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే వెసులుబాటు ఉంటుంది.కుటుంబంలో ప్రధానంగా ఆదాయం సంపాదించే వ్యక్తి ఎవరు? ఆయనపై ఎంతమంది ఆధారపడి ఉన్నారు? కుటుంబ పోషణలో ఎవరి పాత్ర కీలకంగా ఉంది? వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని బీమా కోసం వ్యక్తిని ఎంపిక చేసుకోవచ్చు.

నామినీ ఎంపికలో కుటుంబ సభ్యులకే స్వేచ్ఛ.... ఈ పథకంలో మరో ముఖ్యమైన అంశం నామినీ ఎంపిక. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.అంతేకాకుండా, బీమా మొత్తం రూ.5 లక్షలను నామినీలకు ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే విషయాన్ని కూడా కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు.ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకున్న సందర్భంలో ప్రతి ఒక్కరికీ ఎంత మొత్తాన్ని కేటాయించాలనే వివరాలను కూడా నమోదు చేసుకోవచ్చు. దీనివల్ల బీమా మొత్తం పంపిణీ విషయంలో కుటుంబ సభ్యుల అభిప్రాయానికి ప్రాధాన్యత ఉంటుంది.నామినీ వివరాలు నమోదు చేసే సమయంలో పేర్లు, సంబంధాలు, ఆధార్ వివరాలు, బీమా పొందే వ్యక్తి ఎంపిక, నామినీల వాటాల వివరాలను సరిచూసుకోవడం కీలకం కానుంది.

ఆధార్ కార్డుల ఆధారంగా అర్హుల గుర్తింపు.... పథకానికి అర్హులైన వారిని గుర్తించేందుకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హుల వివరాలను సేకరించనున్నారు.నమోదు ప్రక్రియలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. కుటుంబంలో ఉపాధి పొందుతున్న వ్యక్తుల వివరాలు, బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను నమోదు చేయనున్నారు.ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగా వయస్సును నిర్ధారించడం వల్ల అర్హత కలిగిన వ్యక్తుల ఎంపికలో స్పష్టత ఉంటుంది. వివరాల నమోదు సమయంలో ఆధార్‌లోని సమాచారానికి, దరఖాస్తులో పొందుపరిచిన వివరాలకు మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది.

నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం... పథకం ప్రారంభానికి ముందుగానే ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. నవంబర్ 14 నుంచి 18 వరకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో దప్పు చాటింపు, దండోరా ద్వారా ప్రతి ఇంటికి పథకం వివరాలను చేరవేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రజలకు పథకం ఉద్దేశం, అర్హతలు, వయస్సు పరిమితి, బీమా మొత్తం, నామినీ ఎంపిక, నమోదు విధానం వంటి అంశాలపై వివరించనున్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా పథకాలపై అవగాహన తక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ఆవాసాలు, పట్టణాల్లోని పేద కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

జిల్లా లో నవంబర్ 19 నుంచి ప్రత్యేక నవోదు కేంద్రాలు.... నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల ద్వారా అర్హులైన కుటుంబాల నుంచి వివరాలు సేకరించి నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు.ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా విస్తృత స్థాయిలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో సమన్వయంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు.ప్రజలు నమోదు కేంద్రాలకు వచ్చినప్పుడు వారికి అవసరమైన సమాచారం అందించడంతో పాటు, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడం అధికారుల బాధ్యతగా ఉంటుంది.కుటుంబ సభ్యులు ఎంచుకున్న బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, పంపిణీ నిష్పత్తి వంటి అంశాలను జాగ్రత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది. నమోదు పూర్తయిన తర్వాత వివరాలను మరోసారి పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూడవచ్చు.

వివరాలు డిజిటల్ విధానం లో పారదర్శక నమోదు.... ఈ పథకంలో నమోదు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఇస్తోంది. దరఖాస్తుల స్వీకరణ నుంచి నామినీ వివరాల నమోదు వరకు ప్రతి అంశాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు సూచించింది.కుటుంబ సభ్యులు అందించిన సమాచారాన్ని సంబంధిత డిజిటల్ వ్యవస్థలో నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది.ముఖ్యంగా ఒకే కుటుంబానికి సంబంధించిన వివరాలు మరో కుటుంబంతో కలవకుండా, అర్హులైన వ్యక్తి ఎంపికలో పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి.దరఖాస్తు నమోదు పూర్తయిన తర్వాత అందులో పొందుపరిచిన వివరాలను సంబంధిత కుటుంబ సభ్యులకు చదివి వినిపించాలి. వారు ఎంపిక చేసుకున్న వ్యక్తి వివరాలు, నామినీల పేర్లు, బీమా మొత్తం పంపిణీ నిష్పత్తి తదితర అంశాలను మరోసారి ధ్రువీకరించుకోవాలి.కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకున్న తర్వాతే నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల తప్పులు, అపోహలు, భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది.

జగిత్యాల జిల్లాలో సుమారు 2.85 లక్షల కుటుంబాలకు జీవిత బీమా భరోసా.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జగిత్యాల జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 2,83,458 కుటుంబాలకు పథకం వివరాలు చేరేలా కార్యాచరణ రూపొందించారు.జిల్లాలోని 20 మండలాల పరిధిలో 385 గ్రామ పంచాయతీల ద్వారా 2,01,038 కుటుంబాలకు, ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డుల ద్వారా 82,420 కుటుంబాలకు పథకంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలిపి మొత్తం 521 గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి కుటుంబానికి పథకం వివరాలు తెలియజేయనున్నారు. నవంబర్ 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాల ద్వారా అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అర్హుల గుర్తింపు, వివరాల నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించనున్నారు.

పేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచే గొప్ప సామాజిక భద్రతా కార్యక్రమం.... ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రాముఖ్యతను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వివరిస్తూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో పిల్లల చదువులు, కుటుంబ పోషణ, ఇతర అత్యవసర అవసరాలకు ఈ బీమా మొత్తం ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు బీమా భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలులో ప్రతి అర్హ కుటుంబానికి సమాచారం చేరడం అత్యంత ముఖ్యమని, ఆధార్‌లోని పుట్టిన తేదీ ఆధారంగా అర్హుల వయస్సును నిర్ధారించాలని అధికారులకు సూచించారు. బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి వివరాలు, నామినీల పేర్లు, వారికి కేటాయించే బీమా మొత్తం వాటాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.నమోదు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు వివరాలను మరోసారి చదివి వినిపించి, వారి అంగీకారంతో ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పేద కుటుంబాల భవిష్యత్తు పై నమ్మకం.... సాధారణంగా జీవిత బీమా పొందాలంటే వ్యక్తిగతంగా పాలసీలు తీసుకోవడం, ప్రీమియం చెల్లించడం వంటి ప్రక్రియలు ఉంటాయి. అయితే ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకాన్ని రూపొందించడం విశేషం.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు రూ.5 లక్షల బీమా మొత్తం ఆ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవనుంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, ఇతర అత్యవసర అవసరాలను కొంతవరకు తీర్చుకునేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుంది.కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను ఏ ఆర్థిక సహాయం భర్తీ చేయలేకపోయినా, ఆ సమయంలో కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లకుండా నిలబెట్టేందుకు ఈ పథకం తోడ్పడనుంది.ముఖ్యంగా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు, రోజువారీ కూలీలు, చిన్నచిన్న ఉపాధి పనుల ద్వారా కుటుంబాలను పోషించుకునే వారికి ఈ తరహా సామాజిక భద్రత ఎంతో అవసరం.

సంక్షేమంతో పాటు సామాజిక భద్రత కు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత... ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు కేవలం తక్షణ ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఉండాలి. ఈ దిశగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఒక కీలక అడుగుగా నిలవనుంది.కుటుంబంలోని సంపాదనపరుడి జీవితానికి బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆయనపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించాలన్నది ఈ పథకం వెనుక ఉన్న ప్రధాన ఆలోచన.ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యం సామాజిక భద్రతకు కొత్త దిశను చూపనుంది. కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన కుటుంబాలకు ఈ అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం పథకం ప్రాధాన్యతను మరింత పెంచుతోంది.

ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి... ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నవంబర్ 14 నుంచి 18 వరకు జరిగే ప్రచార కార్యక్రమాల్లో పథకం వివరాలను తెలుసుకోవాలని, నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే నమోదు ప్రక్రియలో అవసరమైన వివరాలను అందించాలని సూచిస్తున్నారు.కుటుంబంలో బీమా కోసం ఎంపిక చేసుకునే వ్యక్తి, నామినీల వివరాలను కుటుంబ సభ్యులందరూ చర్చించి నిర్ణయించుకోవడం మంచిది. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ, ఇతర వివరాలను పరిశీలించుకోవాలి. నమోదు సమయంలో అధికారులకు సరైన సమాచారాన్ని అందించాలి.నమోదు పూర్తయిన అనంతరం నమోదు చేసిన వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, తమ అంగీకారాన్ని తెలియజేయాలి.

దేశానికే ఆదర్శంగా... తెలంగాణ ప్రజల సంక్షేమమే ఆలోచనగా.... ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆలోచన సామాజిక భద్రత రంగంలో ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంగా నిలవనుంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక రక్షణ అందించడం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వ అండను అందించాలన్నది ఈ పథకం లక్ష్యం.ఒక కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి భద్రత కల్పించడం, పిల్లల భవిష్యత్తుకు ఆసరా ఇవ్వడం, కుటుంబ సభ్యులకు కష్టకాలంలో అండగా నిలవడం వంటి అంశాలను ఈ పథకం ప్రాధాన్యతగా తీసుకుంది.నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ పథకం అమలుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాల వారిగా కలెక్టర్ల పర్యవేక్షణలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు చేపడుతున్నారు.జగిత్యాల జిల్లాలోనూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో ఈ పథకం పై విస్తృత ప్రచారం, అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదు ప్రక్రియకు ప్రాధాన్యత ఇస్తున్నారు.కుటుంబానికి అండగా నిలిచే వ్యక్తి జీవితానికి రూ.5 లక్షల బీమా రక్షణ.. ఆ కుటుంబ భవిష్యత్తుకు ప్రభుత్వ భరోసా.. ఇదే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యం.ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలన్న సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలైతే రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు కష్టకాలంలో కొండంత అండగా నిలవనుంది.

బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం

- ముఖ్యఅతిథులుగా హాజరైన న్యాయమూర్తులు ఎం.డి.ఫారిహా అహ్మద్ మరియు రాజ్ నిధి



వరంగల్ /హన్మకొండ, నేటిధాత్రి: శనివారం నాడు బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వరంగల్‌లోని బాలుర పరిశీలన గృహంలో సూపరింటెండెంట్ శ్రీదేవి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టు (జువెనైల్ జస్టిస్ బోర్డు) న్యాయమూర్తి ఎం.డి.ఫారిహా అహ్మద్ మరియు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి రాజ్ నిధి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం సందర్భంగా వారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తుకు పునాది నేటి బాలలే అని తెలిపారు. ప్రతి బాలుడికి ఆరోగ్యం, రక్షణ మరియు గౌరవప్రదమైన జీవనం పొందే హక్కు ఉందని తెలిపారు. వివిధ కారణాల వల్ల కుటుంబాలకు దూరమై ఉన్న పిల్లలు బాలుర పరిశీలన గృహంలో ఉన్నప్పటికీ, వారిని నేరస్థులుగా కాకుండా సమాజంలో తిరిగి మంచి పౌరులుగా ఎదిగే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.బాలుర పరిశీలన గృహం అనేది కేవలం పిల్లలను ఉంచే ప్రదేశం మాత్రమే కాకుండా, వారి ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడం, మానసిక ధైర్యాన్ని పెంపొందించడం, విద్యాబుద్ధులు నేర్పించడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మరియు సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా తీర్చిదిద్దే పునరావాస కేంద్రంగా పనిచేయాలని సూచించారు.పిల్లలకు నాణ్యమైన విద్య, పోషకాహారం, వైద్య సదుపాయాలు, మానసిక ఆరోగ్య పరిరక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వృత్తి విద్యా శిక్షణ అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి బాలుడిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తన, సామాజిక విలువలను పెంపొందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.అలాగే, బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై హింస, వేధింపులు, వివక్ష వంటి అంశాలపై అవగాహన కల్పించాలని, పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. బాలల న్యాయ చట్టం (జువెనైల్ జస్టిస్ యాక్ట్) ప్రకారం ప్రతి బాలుడి గౌరవం, గోప్యత, ఉత్తమ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ సంరక్షణ, రక్షణ మరియు పునరావాస చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పిల్లలతో న్యాయమూర్తులు ఆత్మీయంగా మాట్లాడి, వారి అభిరుచులు, చదువు, భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. తెలియని వయసులో చేసిన తప్పిదాలను తిరిగి పునరావృతం కాకుండా సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకునేలా మసలుకోవాలి అని కోరారు. తిరిగి చట్టానికి వ్యతిరేక పనులు చేయబోమని బాలలచే ప్రతిజ్ఞ చేయించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, మంచి ఆలోచనలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు కె.గోపికా రాణి, కె.సుభాష్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఆర్.సురేష్, డి.పి.ఓ.లు, సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పటాన్చెరులో అభివృద్ధి పరుగులు..



- రెండు కోట్ల 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. సమస్యల పరిష్కారమే అజెండా..
- ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

పాటన్‌చేరు, నేటిధాత్రి: నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పరిధిలోని జెపి కాలనీ, పటాన్చెరు డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తూ.. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శనివారం పటాన్చెరు మరియు జేపీ కాలనీ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యూజీడీలు, వర్షపునీటి కాలువలు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, కాలనీల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు.నూతన రహదారుల నిర్మాణంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని, భూగర్భ డ్రైనేజీ, వర్షపు నీటి కాలువల నిర్మాణంతో మురుగునీరు, వర్షపు నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సహకారంతో ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ చారి, ప్రకాష్ రావు, పృథ్వీరాజ్, వెంకటేష్, ఆశమ్, రామ్మోహన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.2,00,116 విరాళం



పాటన్‌చేరు, నేటిధాత్రి: బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి గంగన్నగారి లావణ్య శశిధర్ రెడ్డి రూ.2,00,116 విరాళంగా అందించి తమ భక్తిభావాన్ని, దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొల్లూరు మల్లేష్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.అదేవిధంగా త్వరలో నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

గ్రామ వివాదాల వెనుక అజ్ఞాత వ్యక్తి ప్రోద్బలం!

- సర్పంచ్‌ను పావుగా చేసుకుని గొడవలకు ఆజ్యం...
- సొంత వర్గీయులను కాపాడుకునేందుకే సీఐపై ఆరోపణలు...
- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి క్రాంతికుమార్ విమర్శలు...



గీసుగొండ, నేటిధాత్రి: మనుగొండ గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాల వెనుక గ్రామంలో నివసించని ఓ అజ్ఞాత వ్యక్తి హస్తం ఉందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి క్రాంతికుమార్ ఆరోపించారు. తన వర్గీయులను కాపాడుకునేందుకు సీఐ విశ్వేశ్వర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ గ్రామంలో అశాంతి సృష్టిస్తున్నారని విమర్శించారు.గీసుగొండ మండలంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్‌ను పావుగా ఉపయోగించుకుంటూ సమస్యల పరిష్కారంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఇరువర్గాల మధ్య వివాదాలు మరింత ముదరకుండా సీఐ విశ్వేశ్వర్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇరువురి వాదనలు విన్నారని, సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రయత్నించారని తెలిపారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే సీఐపై ఆరోపణలు చేస్తూ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారని క్రాంతికుమార్ పేర్కొన్నారు. మనుగొండ గ్రామంలో నెలకొన్న వివాదాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి ఇరువర్గాల వాదనలు వినాలని కోరారు. సీఐపై వచ్చిన ఆరోపణలను సైతం ఆధారాలతో పరిశీలించి, నిజమైన బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రోజూ ఖర్జూరం తింటే జరిగేదేంటి?

ఖర్జూరాన్ని సహజంగా డ్రై ఫ్రూట్స్ లో భాగంగా తీసుకుంటారు. తీపి రుచిని కలిగిన కారణంగా దీన్ని తినడానికి అందరూ ఇష్టపడతారు. వీటిలో పోషకాలు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉన్న కారణంగా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడమే తప్ప రోజూ తినేవారు తక్కువగానే ఉంటారు. ప్రతిరోజూ ఖర్జూరాలను తినడం వల్ల కింది ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

పోషకాలకు పవర్ హౌస్..

ఖర్జూరాలలో విటమిన్-బి, కె సమృద్ధిగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఫైబర్‌తో సహా బోలెడు పోషకాలు ఇందులో ఉంటాయి. ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలను సులువుగా భర్తీ చేయవచ్చు.

ఎనర్జీ బూస్టర్..

ఖర్జూరాలు గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లతో సహా వివిధ చక్కెరలతో నిండి ఉంటాయి.ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పగటిపూట తక్షణ శక్తి అవసరమయ్యే వ్యక్తులకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలకంటే ఖర్జూరాలు ది బెస్ట్ ఎంపిక. ఖర్జూరాలలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి, ఇది చక్కెర గ్రహించే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. శరీరంలో అకస్మాత్తుగా చక్కెర స్థాయి పెరగడం, తగ్గడం జరగదు.

ఎముకల ఆరోగ్యం..

ఖర్జూరంలో భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి, ఇవన్నీ ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలు ఏర్పడటమే కాకుండా బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

ఫైబర్ కంటెంట్ మెరుగ్గా ఉన్న కారణంగా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను చురుగ్గా ఉంచడం ద్వారా మలబద్ధకాన్ని నివారించడంలోనూ, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోటాకు మద్దతు ఇవ్వడంలోనూ సహాయపడుతుంది. వీటిని రోజూ తింటే పోషకాల గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో వ్యర్థాలు తొలగిస్తుంది.

యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్..

శరీర కణాలకు నష్టం చేకూర్చే ఫ్రీ రాడికల్స్ తో పోరాడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఖర్జూరంలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..

ఖర్జూరాలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఈ కారణంగా రక్తపోటును నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కృత్రిమ చక్కెరలకు ప్రత్యామ్నాయం..

సహజ చక్కెరలు కలిగి ఉన్న కారణంగా ఖర్జూరాలు శుద్ధి చేసిన చక్కెరలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఖర్జూరంలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రిస్తాయి. కృత్రిమ చక్కెరలకు బదులుగా వివిధ తీపి ఆహారాల తయారీలో ఖర్జూరాలను ఉపయోగించవచ్చు.

(గమనిక: ఇది ఆరోగ్య నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న అంశాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్యం గురించి ఏవైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.


2024లో అత్యుత్తమ ఆహారం ఇదే..!



గ్రీస్, ఇటలీ, క్రొయేషియా, టర్కీ, స్పెయిన్, మొరాకో సహా మధ్యతరహా ప్రాంత వాసులు అనుసరించే ఆహార పద్ధతులు ఎంతో ఆరోగ్యకరంగా, పోషకాల గనిగా రుచికరంగా ఉంటాయనే పేరుంది. అందుకే వరుసగా ఏడోసారి మధ్యధరా తరహా ఆహారం 2024లో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా నిపుణుల ప్యానెల్ ఏడో సారి ఎంపిక చేసిందని యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ వెల్లడించింది.

మధ్యధరా ప్రాంతంలో భిన్న ఆహారాలను ప్రజలు తీసుకుంటుండగా ప్రధానంగా హోల్ గ్రెయిన్స్, బీన్స్, నట్స్, ఎక్స్ట్రా వర్జిన్ ఆయిల్ నుంచి చేసే అసంతృప్త కొవ్వులు, సీఫుడ్ వంటి ఆహారాన్ని అధికంగా తీసుకుంటారు. మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మధ్యధరా తరహా ఆహారంతో హృద్రోగ ముప్పు, టైప్ 2 మధుమేహ ముప్పు తగ్గి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దీర్ఘాయువు సాధ్యమవుతుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మధ్యధరా తరహా ఆహారంలో ప్లేట్‌లో పలు రకాల ఆహార పదార్థాలను వడ్డించి ఆరగిస్తారు. వారానికి రెండుసార్లు సీఫుడ్ తీసుకుంటారు. పౌల్ట్రీ, ఎగ్స్, వెన్న, యోగర్ట్ మితంగా తీసుకుంటారు. రెడ్ మీట్, స్వీట్లు అరుదుగా తింటారు. అప్పుడప్పుడూ రెడ్ వైన్ తీసుకుంటారు. సోడియం, షుగర్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను బాగా తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులను అధికంగా తీసుకుంటారు.

వాకింగ్ చేస్తున్నారా .. ఈ 5 తప్పులు చేయకండి..!



వాకింగ్ చాలా సులువుగా ఎవరైనా చేయగలిగే వ్యాయామం. దీన్ని కార్డియో వ్యాయామాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీర్ఘకాలం వాకింగ్ చేసేవారిలో అధిక బరువు, రక్తపోటు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కానీ చాలామందికి వాకింగ్ రూల్స్ తెలియవు. నడుస్తున్నాం కదా.. ఆరోగ్యంగా ఉంటాంలే అనే అపోహలో ఉంటారు. కానీ వాకింగ్ చేసే చాలామందికి తెలియని విషయాలున్నాయి. తమకు తెలియకుండానే 5 పొరపాట్లు చేస్తుంటారు. వీటి కారణంగా చాలా నష్టాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంతకీ వాకింగ్ చేసేటప్పుడు చేయకూడని పొరపాట్లేమిటో తెలుసుకుంటే..

నడిచే స్థలం.. సమయం

వాకింగ్ కు మంచి స్థలం, సమయం ముఖ్యం. పార్క్ లు, ఇంటి బయట తోట, పచ్చని వాతావరణం, సహజ కాంతి ఉండే ప్రదేశాలలో వాకింగ్ చెయ్యాలి. నగరాల్లో నివసించేవారు సూర్యుడు ఉదయించాక వాకింగ్ చేయడం మంచిది. 7గంటల లోపు వాతావరణంలో కాలుష్యం స్థాయిలు ఎక్కువ ఉంటాయట.

సౌకర్యం

వాకింగ్ షూస్, దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బరువు లేని షూస్, నడవడానికి సౌకర్యవంతమైన దుస్తులు ఎంపిక చేసుకోవాలి. కాళ్లకు సపోర్ట్ గా, అరికాళ్లు వంగడానికి సౌకర్యవంతంగా ఉన్న షూస్ ఎంచుకోవాలి.

వాకింగ్ ముందు.. తరువాత..

నేరుగా వాకింగ్ కు వెళ్లకూడదు. నడకకు 15-20 నిమిషాల ముందు నీరు త్రాగాలి. నడుస్తూ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్ తప్పుతుంది. నడకకు ముందు వార్మప్, నడిచిన తరువాత వార్మౌట్ కావాలి. శరీరాన్ని రిలాక్స్ చేసుకోవాలి. దీనివల్ల కండరాల నొప్పులు, ఎముకల సమస్యలు నివారించవచ్చు.

ఎలా నడవాలంటే..

సరైన భంగిమలో నడవకపోతే మోకాళ్లు, చీలమండల నొప్పులు సులభంగా వస్తాయి. వెన్ను నిటారుగా, గడ్డంపైకి లేపి స్ట్రైట్ గా నడవాలి. భుజాలు వంచి ఎప్పుడూ నడవకూడదు. ఇలా చేస్తే ఊపిరితిత్తులలో గాలి ప్రవాహం మందగిస్తుంది. ఇది వాకింగ్ చేసేటప్పుడు తొందరగా అలసిపోయేలా చేస్తుంది.

వేగం

వేగంగా వాకింగ్ చేసేటప్పుడు చిన్నచిన్న అంగలు వేస్తూ వేగంగా నడవాలి. అదే మెల్లిగా వాకింగ్ చేసేటప్పుడు పెద్ద అంగలు వేస్తూ నడిచినా ఏమీ కాదు. లేకపోతే మోకాళ్ల మీద ప్రభావం పడి సమస్యలు వస్తాయి.

(గమనిక: ఇది ఫిట్నెస్ నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న కథనాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది





సెలబ్రిటీలు ఫాలో అయ్యే ట్రిక్ ఇది

భోజనం తరువాత ఈ ఒక్క పని చేస్తే..!

సెలబ్రిటీలను చూసినప్పుడల్లా వారి శరీర సౌష్టవం విషయంలో ఆశ్చర్యపోతుంటాం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఇది మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అసలు వారు ఏమైనా తింటారా? లేదా? అలా సన్నగా నాజూగ్గా ఎలా ఉంటారో అనే సందేహం కూడా వస్తుంది. సెలబ్రిటీలు కూడా తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు. కానీ తమ శరీరంలో కొవ్వు పెరగకుండా ఉండటానికి, ఆహారం జీర్ణం కావడానికి, ఇతర ఉదర సంబంధ సమస్యలు రాకుండా ఉండటానికి ఫిట్ నెస్ ట్రైనర్ సహాయం తీసుకుంటారు. అలియా భట్, కరీనా కపూర్, దీపికా పదుకొణె, అనన్య పాండే మొదలైన బాలీవుడ్ భామలకు ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్నుక పర్వాణి ఓ ట్రిక్ షేర్ చేశారు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..

సెలబ్రిటీలు తమ శరీర సౌష్టవం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఒళ్లు పెరగకుండా ఉండటానికి ఫిట్నెస్ ట్రైనర్ల సహాయంతో ఎప్పటిప్పుడు కేలరీలను బర్న్ చేస్తుంటారు. ప్రముఖ సెలబ్రిటీలకు ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్నుక పర్వాణి భోజనం తరువాత చేసే అద్భుతమైన యోగా ఆసనం గురించి ఇన్స్టాగ్రామ్ లో వివరించారు. భోజనం తరువాత వజ్రాసనం వేయడం వల్ల మంచి ఫలితాలుంటాయని అంటున్నారు.

మోకాళ్ళ మీద కూర్చుని పాదాల మడమల మీద పిరుదులు ఆనించి కూర్చోవడాన్ని వజ్రాసనం అని అంటారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ప్రేగు ఆరోగ్యం బాగుంటుంది. అదే విధంగా మహిళలలో ఋతుచక్రం, మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి ఈ ఆసనం సహాయపడుతుంది. భోజనం చేసిన తరువాత ఈ ఆసనం ఫాలో అయితే పై ప్రయోజనాలు చేకూరతాయి. కేవలం వజ్రాసనం మాత్రమే కాకుండా వజ్రాసనంలో కూర్చున్నప్పుడు పోషణ ముద్ర వెయడం వల్ల మరిన్ని లాభాలుంటాయి. ఈ ముద్ర వేయడానికి కుడి చేతి బొటనవేలు, చూపుడు వేలు, మధ్యవేలు మూడింటిని కలిపి ఉంచాలి. ఎడమ చేతి బొటన వేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు మూడింటిని కలిపి ఉంచాలి. చలికాలంలో ఆహారం చాలా నెమ్మదిగా ఉంటుంది. వజ్రాసనంలో కూర్చుని ఈ ముద్రలు ప్రాక్టీస్ చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీన్ని 3 నిమిషాలతో మొదలుపెట్టి 15 నిమిషాల వరకు ఎంతసేపు అయినా వేయవచ్చు.

చలికాలంలో జ్యూసులు తాగడం మంచిదేనా? ఆయుర్వేదం ఏం చెబుతోందంటే..!

చలికాలంలో కనీసం మంచినీళ్లు కూడా ఎక్కువగా తాగబుద్దేయదు. వెచ్చని వాతావరణంలో ఉండాలని, వెచ్చని ఆహారాలు తీసుకోవాలని కోరుకుంటారు. కానీ ఆరోగ్య స్పృహ ఉన్నవారు మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా పచ్చి కూరగాయలు, జ్యూసులు తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదని చెబుతోంది ఆయుర్వేదం.చలికాలంలో జ్యూసులు ఎందుకు తాగకూడదు? ఆరోగ్యం కోసం ఏ జ్యూసులు తాగితే మంచిది? ఆయుర్వేదం ఏం చెబుతోంది? పూర్తిగా తెలుసుకుంటే..

ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. జ్యూస్ తాగడం వల్ల అలసట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. జ్యూసులలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నా సరే.. ఏవి పడితే అవి తాగకూడదు. చలికాలానికి మాత్రమే నిర్దేశించిన జ్యూసులను తీసుకోవడం మంచిది. జ్యూసులలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర నిల్వలు పేరుకుపోయేలా చేస్తుంది. చాపకింద నీరులా బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. అందుకే చలికాలంలో ఎక్కువగా జ్యూసులు తాగకూడదు. పైగా ఇవి కూలింగ్ ఎఫెక్ట్ ఇస్తాయి. వీటిని తాగితే దగ్గు, జలుబు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలొస్తాయి. అందుకే చలికాలంలో కింద పేర్కొన్న జ్యూసులు మాత్రమే మితంగా తాగాలి.

ఆరెంజ్ జ్యూస్..

ఆరెంజ్ జ్యూస్ లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలతో పోరడడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులు తగ్గించడంలోనూ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.

క్రాన్బెర్రీ జ్యూస్.

క్రాన్బెర్రీ జ్యూస్ దానిమ్మ జ్యూస్ లా ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. కడుపులో మంట తగ్గిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలించడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షిస్తుంది.

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ (ఎబిసి)

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ మూడు కలిపి జ్యూస్ చేసుకుని తాగితే ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. ఈ జ్యూస్ లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషఇయం, పొటాషియం, ఫోలెట్ వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.





బయో కంపెనీలు కాదు..
బడాఛోర్ కంపెనీలు!?

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు?



•అటు రైతులను మోసం చేస్తున్నారు?

•ఇటు ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు?




•దేశాన్ని శవాల దిబ్బ చేసే హానికర వ్యాపారాలు సాగిస్తున్నారు!

•బయో రసాయనాల కంపెనీలు రెండు వేలకు పైగా ఉన్నాయా?

•బయో ఉత్పత్తుల కంపెనీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి?

•రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున షాపుల మీద అధికారుల దాడులు మొదలయ్యాయి?

•గుట్టు చప్పుడు కాకుండా కంపెనీలు తమ ఉత్పత్తులను వెనక్కు తీసుకుంటున్నాయి?


PRESS NOTE

తేదీ: 12-11-2026
పరకాల.

సదాశివ ట్రేడింగ్ కంపెనీ ఎరువుల లైసెన్సు సస్పెన్షన్

పరకాల నవోయ వ్యవసాయ సందాలకులు శ్రీ అమినాప్ వన్న గారు ఈరోజు సదాశివ ట్రేడింగ్ కంపెనీ ఎరువుల లైసెన్సును సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్ 21 రోజుల వరకు అమల్లో ఉంటుందని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి 9 నవంబర్ 2026 నాడు నిర్వహించిన తనిఖీలలో, ఆ కంపెనీ అవెంటో అగ్రోకెమికల్స్ కంపెనీకి చెందిన ఏవి గోల్డ్ (AV Gold) బయో ఉత్పత్తులను నల్లిన "ఓ" ఫారములు లేకుండా క్రయవిక్రయాలు జరుపుతున్నట్లు జేలించి. దీలరు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (FCO) 1985కు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్నట్లు గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని నవోయ వ్యవసాయ సందాలకులు, పరకాల గారిని కోరారు. దాని ప్రకారం ఈరోజు లైసెన్సు సస్పెండ్ చేశారు.

Mandal Agriculture Officer
PARKAL (M) Hanumakonda Dist

నేటిధాత్రి వార్తకు రెండు తెలుగు రాష్ట్రాలు షేక్ అవుతున్నాయి

•నేటిధాత్రి వరుస కథనాలతో ఆగ్రో కెమికల్ కంపెనీల బండారాలు బైట పడుతున్నాయి?

•కొన్ని జిల్లాల అధికారులే కదులుతున్నారు? •మిగతా జిల్లాల అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు?

చౌటుప్పల్ నుంచి హుజూర్‌నగర్ వరకు, శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు బయో ఉత్పత్తుల గోడౌన్లు కనిపించడం లేదా?

హైదరాబాద్, నేటిధాత్రి:

మనం ఆర్గానిక్ పంటలు అనుకుంటూ లొట్టలేసుకొని తింటున్నాం. గతంలో ఎరువులు, పురుగు మందులు వాడుతూ పంటలు పండిస్తున్నారని అనుకునే వాళ్లం. ఆరోగ్యాలు పాడైపోతున్నాయంటూ బాధపడుతుండే వాళ్లం. ఇ దే సమయంలో సరిగ్గా ఆర్గానిక్ మందులు అనే కొత్త మోసం వెలుగులోకి వచ్చింది. కాని వాటిని పసిగట్టడంలో కొంత ఆలస్యమైంది. ఒకప్పుడు సాధారణ ఎరువులు పురుగు మందులతో పండించే పంటలను తినేప్పుడు ప్రజలు కొంత జాగ్రత్తనే పాటించుకుంటూ వచ్చే వారు. కాని రాను రాను వారిలో ఒక న్యూనతా భావం ఏర్పడుతూ రావడం మొదలైంది. ఆరోగ్యాల మీద శ్రద్ద పెట్టుకోవాల్సిన అవసరం వచ్చేసింది. దాంతో ప్రత్యామ్నాయం ఏదీ లేదా? అనే పరిస్థితులు ప్రజలకు వచ్చాయి. పంటల దిగుబడుల కోసం రైతులు ఆలోచనలు కూడా మారాయి. పెట్టిన పెట్టుబడికి, వచ్చే దిగుబడికి, ఆరుగాలం పడే శ్రమకి ఫలితం అంతంత మాత్రమే అవుతూ వచ్చింది . ఇదే సమయంలో కొంత మంది వ్యాపారులు రంగంలోకి దిగారు. ఆర్గో కెమికల్స్ అంటూ విదేశాలలో రైతులు వాడుతున్నారంటూ కొత్త కథలు చెప్పడం మొదలు పెట్టారు. చిన్న చిన్న దేశాల్లో పెద్ద ఎత్తున పంట దిగుబడులు రావడానికి, నాణ్యమైన శ్రేష్టమైన పంటలు పండడానికి సంప్రదాయ వనరులతో తయారైన ఈగ్రో కెమికల్స్ అంటూ రైతులను ఆకర్షించారు. పైర్ల మీద ప్రయోగాలు చేస్తూ వచ్చారు. అలా మొదలైన చిన్న వ్యాపారం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు వేలకు పైగా కంపనీలు పుట్టుకొచ్చే దాకా చేరిందంటే ఆశ్చర్యపోక తప్పదు. పంటల దిగుబడి కోసం పనిచేసే ఆర్గో కెమికల్ మందుల కంపనీలు అన్ని వేలకు చేరిందా? అని అవాక్కు కావాల్సిందే? పైగా వాటి పేర్లు వింటేనే అవి ఎంత నాణ్యమైన పంటలో కూడా అర్ధం చేసుకోవచ్చు. తెలుగులో పెద్ద హీరో అయిన పవన్ కళ్యాణ్ సినిమా ఓజి లోగోతో అగ్రో కెమికల్ మందలు తయారీ వరకు వచ్చింది. అంటే రైతుల, వ్యవసాయం అంటే ఎంత చిన్న చూపు అయ్యిందో అర్ధం చేసుకోవచ్చు. ఆయా కంపనీల నుంచి తయారయ్యే అగ్రో కెమికల్స్ పాకెట్‌ల మీద వుండే పేర్లు ఇంత విడ్డూరంగా వున్నాయన్న ఆలోచన ఏ ఒక్కరికీ రాదు. అదికారులు పట్టించుకోరు. అసలు ఆయా కంపనీలు అదికారుల రికార్డుల్లో వున్నాయో ? లేదో కూడా తెలియదు. రెండు వేల కంపనీలు రెండు తెలుగు రాష్ట్రాలలో వున్నాయన్న సంగతైనా వారికి తెలుసో లేదో తెలియదు? కాని ఏటా ఈ కంపనీలన్నీ కలిపి లక్షన్నర కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నాయి. రైతులను నిండా ముంచేస్తున్నాయి. అటు రైతులను మోసం చేస్తున్నారు. ఇటు ప్రజలు ప్రాణాలతో చెలగాలట మాడతున్నారు. ఆ అగ్రో కెమికల్స్ మందుల్లో ఏఏ రసాయనలను కలుపుతున్నారనర్నదానిపై ఎలాంటి ఆదారలు లేవు. ఆయా కంపనీల ప్యాకెట్ల మీద ఎలాంటి వివరాలు కూడా వుండవు. కేవలం ఆయా కంపనీల పేర్లు మాత్రమే వుంటాయి. అంతకు మించి ఏ సమాచారం వుండదు. వరి పంటతో పాటు, ఇతర పంటలు, కూరగాయల సాగు, పూలసాగు ఇలా అన్ని రకాల సాగుకు ఈ అగ్రో కెమికల్స్ వాడుతున్నారు. రైతులు పదే పదే కొనుగోలు చేసేలా ప్రచారం చేస్తున్నారు. రైతులు షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాలకు వెళ్లి రైతులకు నేరుగా అందజేస్తున్నారు. రైతులను నమ్మిస్తున్నారు.

ఈ కంపనీలకు చెందని వాళ్లు కొన్ని ప్రాంతాలను వాళ్లకు వాళ్లు పంచుకున్నారు. ఆయా కంపనీల నుంచి తయారైతున్న అగ్రో కెమికల్స్ వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ బాధితులు కుటుంబానికి నలుగురు తయారు అయ్యేప్రమాదం లేకపోలేదని నిపుణులు అంటున్నారు. నేటి ధాత్రి రాసిన రెండు వార్తా కథనాలకు తెలుగు రాష్ట్రాలు షేక్ అవుతున్నాయి. బయో ఉత్పత్తుల కంపనీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇంత కాలంగా వ్యాపారం సాగిస్తున్నా ఇంతలా వెలుగులోకి తెచ్చిన వారు లేరు. ఇంత సూక్ష్మంగా రైతులకు వివరించిన వారు లేరు. అగ్రో కెమికల్స్ వాడడం వల్ల పంటలు పాడైన దాఖలాలు లేవన్న భరోసాలోనే రైతులు వుంటూ వస్తున్నారు. అయితే ఒక్కసారి అగ్రో కంపనీలను నమ్మితే పంటలకు అవసరమైన మందులుతో మాయ చేస్తూ వస్తున్నారు. దాంతో రైతులుకు పెట్టుబడి ఖర్చు పెరగుతున్నా దిగుబడి పెరిగిందన్న ఆలోచనల్లోనే వుంటున్నారు. పెట్టుబడి పెరిగిందన్న ఆలోచన రాకుండా కంపనీలు వ్యవహరిస్తున్నాయి. అయితే అగ్రో కంపనీలు తయారు చేస్తున్న మందుల మూలంగా సమజానికి ఎదురయ్యే సమస్యలు, పాడైపోనున్న ఆరోగ్యాలపై నేటిధాత్రి వరస కథనాలు ప్రచురిస్తూ వస్తోంది. దాంతో కంపనీల గుండెల్లో రైళ్లు పరుగెడతున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో వ్యవసాయ శాఖ అదికారులు కొన్ని ప్రాంతల్లో రంగంలోకి దిగారు. పర్టిలైజన్ షాపులపై దాడులు చేశారు. ఎలాంటి అనుమతులు లేని ఇలాంటి అగ్రో కెమికల్స్ కంపనీల ఉత్పత్తులను సీజ్ చేశారు. ఆయా పర్టిలైజర్ షాపు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. ఈ సంగతి తెలిసిన వెంటనే ఆయా కంపనీలు వారి ఉత్పత్తులను వెనక్కి తెచ్చుకుంటున్నాయి. నేటి ధాత్రి వరస కథనాలతో అగ్రో కెమికల్స్ కంపనీల బండారం ఒక్కొక్కటిగా బైట పడుతూ వుంది. అయితే కొన్ని జిల్లాల అదికారులు మాత్రమే కదులుతున్నారు. రెండు రాష్ట్రాలలో కొన్ని జిల్లాల అదికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. పేరు మాత్రమే బయో ఉత్పత్తులు. కాని ఆ మందుల్లో అనేక విషాలు నిండి వున్నాయన్న సంగతి తెలియకుండా దాస్తూ ఇంత కాలం వచ్చారు. ఆ రసాయలనాలతో కూడిన అగ్రో ఉత్పత్తుల మూలంగా పండే పంటలకు, ఇటు పండించిన పంటల మీదకూడా ఆ రసాయనాలు చల్లుతూ వున్నారు. పంటలు మొత్తం విష పూరితం చేస్తున్నారు. అధిక దిగుబడుల కోసం కంపనీలు చెప్పే మాయ మాటలు నమ్మి అమాయక రైతులు అగ్రో కెమికల్స్ వాడతున్నారు. దాంతో రెండు తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయ శాఖ ఏం చేస్తోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఓజి, వి గోల్డ్ వంటి కంపనీలు కొన్ని వేలల్లో వున్నాయి. వాటికి లైసెన్సులు ఎలా జారీ చేస్తున్నారు. అగ్రో కమెకల్స్ అని ఎలాంటి రుజువులు లేని రసాయనాలను నమ్మి లైసెన్సులు ఎలా ఇస్తున్నారు. అసలు తెలుగు రాష్ట్రాలలో లైసెన్సులు వున్న కంనీలు ఎన్ని వున్నాయి? అసలు లైసెన్సులు లేకుండానే ఎన్ని కంపనీలు సాగుతున్నాయన్నది వ్యవసాయ శాఖ గుర్తించాలి. ఒకప్పుడు భూ సారం పెరగాలంటే అంతర పంటలు పండించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించేవారు. ఇప్పుడు అగ్రో కెమికల్స్ ఉత్పత్తులు వాడమని కంపనీలు మార్కెట్‌మీద పడ్డాయి. అంటే నేరుగా రసాయనాలు అమ్ముతున్నారు. బయో ఉత్పత్తులని మోసం చేస్తున్నారు. ఎంతో విషపూరిత రసాయనాలతో కూడిన అగ్రోకెమికల్స్ మూలంగా పిచికారి చేసిన కొన్ని గంటల్లోనే పంటలు నిగనిగలాడుతున్నాయి. ఆకులు చిగురిస్తున్నాయి. తక్కువ సమయంలో పూతలకు వస్తున్నాయి. పంటలు చేతికి వస్తున్నాయి. అవి చూసి రైతు మరీ మరీ ఆ రసాయలను పిచికారి చేస్తూ వస్తున్నారు. అవసరం లేకున్నా పంట ఏపుగా కనిపించాలన్న ఆలోచనతో కూడా అగ్రో కెమికల్స్ వాడుతున్నారు. చైనా లాంటి దేశాల నుంచి అతి ప్రమాదరకరమైన రసాయనాలను దిగుమతి చేసుకొని అగ్రో కెమికల్స్ అంటూ ప్రచారంచేసుకుంటున్నాయి. ఇలాంటి కంపనీలలో చాలా వరకు ఓ ఫారం వుండదు? తయారీ అనుమతులు తప్ప, మార్కెటింగ్ అనుమతులు అసలే వుండవు? ఆర్గానిక్ పేరుతో జీఎస్టీ చెల్లించరు? నిజానికి అగ్రో కెమికల్ కంపనీలు జీఎస్సీ 18శాతం చెల్లించాలి. అయితే కొన్ని కంపనీలు 5శాతం జిఎస్టీలు చెల్లిస్తున్నాయి. కొన్ని కంపనీలు అసలు జీఎస్టీలు కూడా చెల్లించకుండా గుట్టుచప్పుడు కాని వ్యాపారం సాగిస్తున్నాయి. ఇలా తయారైన ఆర్గానిక్ కెమికల్ కంపనీలు, వాటికి చెందిన గోడౌన్లు చౌటుప్పల్ నుంచి హుజూర్ నగర్ వరకు, ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పుట్టగొడుల్లా వున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999